


# శ్రీ సాయి దర్శన్

సాయి ప్రబోధ ప్రచార మాసపత్రిక


సంపుటి-7 | ఏప్రియల్- 2008 | సంచిక 5


# SRI SAI DARSHAN

*(SaiPrabhodha Prachar Monthly)*


Editor :
**Raojee**

Associated Editor :
**A. Lakshmi**


**Subscription Rates**

| | |
|---|---|
| Maharaja Poshakulu | Rs.1,501-00 |
| Life Membership (20 Yrs) | Rs.751-00 |
| For 3 Years | Rs.275-00 |
| For 1 Year | Rs.100-00 |

M.O's / DD's may be drawn in favour of


**SRI SAI DARSHAN**
Dammaiguda, Nagaram Post,
Hyderabad - 500 083.
Phone : 040-65640220
Cell : 98667 48099
e-mail : srisaidarshan@rediffmail.com
Website : www.srisaidarshan.org.in


**శ్లో॥కర్మణా మనసావాచా నిత్య**
**మారాధయే ద్గురుమ్**
**దీర్ఘ దండం నమసార్యా**
**న్నిర్లజ్జో గురుసన్నిధౌ**

**(గురుగీత)**

**తా॥** గురువును త్రికరణ శుద్ధిగా అనగా మనోవాక్కాయ కర్మల ఆరాధించవలెను. ఇహమును వదలి సాష్టాంగముగా గురువుకు నమస్కరించ వలెను.

# విషయసూచిక



శ్రీసాయినాథాయనమః

మానవునిలో 'అహం' భావం ఆవరించి ఉండటం వల్ల అతడు అన్ని పాపకృత్యాలుజేస్తున్నాడు. తన శరీరమే సర్వస్వమని భావిస్తాడు. ఆ అహంభావమే ప్రపంచములో అశాశ్వతమైన సుఖదుఃఖాలను సృష్టిస్తుంది.

పంచేంద్రియాల ఆరాఫలితంపైమానవుని గమ్యం ఆధారపడి ఉంటుంది. మానవుడు తన జ్ఞానేంద్రియాలను అదుపులో ఉంచుకొనడంపై తన జీవనగమ్యం ఆధారపడి ఉంటుంది.

ఆత్మపరిశీలన వల్ల మానవునికి సత్యం గోచరిస్తుంది. అన్నిటిలో అంటే చరాచరప్రపంచంలో అనంతుడైన సర్వాంతర్యామిని దర్శించడమే నిత్యసత్యాన్ని గుర్తించడమౌతుంది.

ఎప్పుడైతే నిత్య సత్య దర్శనం సాధ్యమౌతుందో అప్పుడే "నేనే ప్రతిపనీ చేస్తున్నాననే" అహం భావం మాయమౌతుంది. ప్రాపంచిక విషయాలపై శ్రద్ధాసక్తి నశిస్తుంది. మనస్సు, పంచేంద్రియాలు కలసి అసంఖ్యాకమైన వికృత రూపాలను, భావాలను సృష్టించి, అహంభావంతో కూడిన అజ్ఞానాంధకారాన్ని పంచుతాయి. మనము సద్గురువులను ఆరాధించడం వలన ఆ అజ్ఞానాంధకారమనే మనస్సులో గల ముసుగు తొలగిపోతుంది. ఈ సాధనవలన మానవుని యందలి నిత్యమైన అంతరాత్మను, పరమాత్మను దర్శించే భాగ్యం కలుగుతుంది.

రావూజీ

# శిలధిపుర - నివాస సాయినాధ

కంచిరాజు సాయిరాం, S R K Puram. Hyderabad



ఆ:వె: బద్ధకమ్ము కన్న కూలి పనులు మిన్న
దొంగ కూటి కన్న గంజి మిన్న
పిరికి తనము కన్న పోరి గెల్చుట మిన్న
శిలధి పుర నివాస ! సాయినాథ!

ఆ:వె: పాహి, పాహి యనుచు పంచ జేరిన యంత
ఇహపరంబు లిచ్చు నీపదాబ్ధి
నహము లేక గొల్చు నదృష్ట మివ్వవా
శిలధి పుర నివాస ! సాయినాథ !

ఆ:వె: ఒరుల గూర్చి చెప్ప రంజకంబుగ యుండు
పరుల పాపము లెన్న పలవరించు
తరము కాదు నాకు రాక్షస హృది నాప
శిలధి పుర నివాస ! సాయినాథ !

ఆ:వె: యుక్తి లేక చేయు యుద్ధమ్ము లవి యేల
శక్తి లేక చేయు శపథ మేల?
భక్తి లేక చేయు భజనలు యేలనో !
శిలధి పుర నివాస ! సాయినాథ !

ఆ:వె: చంద్రవంక వంటి చక్కని నీమోము
చూచి నాదు కనులు చెమ్మగిల్లె
అందమన్న నదియె నసలైన అందము
శిలధి పుర నివాస ! సాయినాథ !



# సాయిశరణం

సాయి పాద రేణువు **యం. ఉమామహేశ్వరరావు,**



మనస్సు లేనిదే మనిషి ఉనికే లేదు మనిషే లేకపోతే అసలు
ఈ ప్రపంచమే లేదని పెద్దలు ఏనాడో వక్కాణించేరు.

మనిషికీ–మనస్సుకూ గల 'లింకు' ఏమిటో తెలియని దెవరికి? మనస్సు చేసే కొన్ని పనులు, సమాజంలో అతని ఉనికినీ ప్రభావితం చేస్తాయి. అతని ఆలోచనలను ప్రభావితం చేస్తాయి. మనిషి చేసే కర్మలన్నీ అతని మనుగడ కొఱకేనని చాలమంది అభిప్రాయం. అయితే కర్మలన్నీ మనుగడకే అయితే ఆ కర్మలలో కొన్నింటిపైన మంచి–చెడు అనే ముద్రలుండ వచ్చును. అందుకే మనిషికి చిన్నతనం నుంచి ఏది మంచిదో ఏది చెడ్డదో నిర్ద్వంద్వంగా తెలియచెప్పే తల్లిదండ్రులుగాని, గురువు గాని వుండాలి. లేకుంటే చెడు అనేది ఆకర్షణీయంగ వుండటం చూసి, మనిషి పశివయస్సులో అటువేపు అడుగులు వేయడానికి అవకాశం వుంది. ఈ విధమైన అలవాటు చిన్నదనం నుంచి అలవర్చు కోవలసి వుంది. అంటూ శ్రీసాయి సద్గురుడు ఎన్నో సార్లు చెప్పేవాడు.

ఎవరో చెప్పినట్లుగా, గౌతమ బుద్ధుడు నిజానికి ఆ భగవంతుని అవతారాల్లో ఒకడు గాదని నా నిశ్చితాభిప్రాయం మాత్రమే ! ఎందుకంటే, అతని జీవితాన్ని, బాల్యం నుంచి మనం సూక్ష్మంగా పరిశీలిస్తే, కష్టాలకూ

దీనత్వానికి దు:ఖాలకు కారణ భూతమైన సమాజంపై ఆయన ఎక్కుపెట్టిన ఎన్నో అస్త్రాలు, ప్రజా జీవనంలో ఎంతో మార్పుని తెచ్చేయి తప్ప, దుష్టసంహారం శిష్ట రక్షణ అంటూ ఎప్పుడూ పరుగెత్త లేదు. ఎప్పుడు ఏ సమయంలోనూ అతడు పలికిన బోధనలు, అతడియొక్క ధర్మ సూత్రాలు వట్టినే పోలేదు. సమాజంలోని ప్రజల్లో ఆలోచనలను రేకిత్తించేయి. బుద్ధికి శరణు కోరమని ధర్మం తప్పకుండ నడుచుకొమ్మని, సంఘాన్ని నిర్లక్ష్యం చేయకుండా, ధర్మ వర్తనులై, సత్యం, ధర్మం, శాంతి ప్రేమలనే వాటితో సంసార సాగరాన్ని దాటాలన్నది బుద్ధుని ఉపన్యాసాలలోని ముఖ్య సారాంశం.

ప్రతి వ్యక్తీ ఈనాటి ఆ భగవంతుడి రూపమై నటువంటి శిర్డీసాయినాథుని శరణుకోరి, తమ బ్రతుకులలో వెలుగులు నింపుకోవాలి. ప్రతివ్యక్తికీ మానవత్వం, శాంతచిత్తం,దైవధ్యానం, ఎంతో అవసరం. దైవసహాయం, దైవకృప లేనిదే ఏ మనిషికీ జీవితం లేదు. భోగముల వలయంలో చిక్కుకుపోయిన మనిషికి బ్రహ్మజిజ్ఞాస అలవడటం ఎంతో కష్టం.

శ్రీ శంకర భగవత్పాదులు కూడ, తమ భజగోవిందం శ్లోకాలలో, ఆత్మ బోధను చేసేరు. నిత్యం ఆ గోవిందుణ్ణి స్మరించు.కాలం తిరి మృత్యువు ఆసన్నమైన వేళ మనల్నెవరూ రక్షించాలేరని, ఆయన ఏనాడో 'భజగోవిందం' ద్వారా విశద పరిచేరు.

మనిషనే వాడు తన మనస్సును జయించి, మనస్సుకు అధికారిగా మారితే అతని జీవితంలో అసంతృప్తి అనేదే వుండదు. అంతేకాదు, నిజాయితీగా, కష్టపడి తెచ్చుకున్న కొద్దిపాటి డబ్బునైనా, జాగ్రత్తగ నిలబెట్టుకుంటూ, అందుతో పాటుగ ధర్మానుకూలురై ప్రవర్తించినట్లయితే, ఆ శిర్డీసాయినాథుడు తప్పక కరుణిస్తాడు.

జీవితం దుఃఖంతో ప్రారంభమై,చివరకు దుఃఖంతోనే అంతమైపోవునట్లు,



దైవ ధ్యానంతో జీవితం సాగించాల్సిన మనిషి, కోరికల వలయంలో చిక్కుకుని ఉక్కిరి బిక్కిరిగావడం విచారించ దగినదే !... పరమేశ్వర అనుగ్రహంతో భూమ్మీద అడుగుపెట్టిన మనిషి, అజ్ఞాన మనెడి పొరను కళ్ళకు కప్పుకుని నిరంతరం సుఖాన్వేషణలో తేలుతూ, జీవితాన్ని వృథా చేసుకుంటున్నాడు. అలాగాక తన యొక్క స్వభావాన్ని దైవాన్వేషణలోకి, మరల్చితే ప్రాపంచిక సుఖాలనుంచి విముక్తుడై ఆనందాన్ని అనుభవిస్తాడన్నది సత్యం. ఇదే విషయాన్ని సాయినాథుడు బోధించాడు.

మానవత్వం అనేది ఆత్మసాక్షాత్కారంతో ముడి పడి వుంటుందని, అశా, పాశ, మోహములబారి నుంచి జీవితాన్ని కాపాడుకొనుటయే మనిషి యొక్క కర్తవ్యం అంటాడాయన.

ఇవన్నీ ఒక ఎత్తు, సాయి చెప్పిన మాటలు ఒక ఎత్తు, "మన పీలుస్తున్న గాలి, మనం త్రాగుతున్న నీళ్ళు, మనం తింటున్న తిండి, మనం ధరించే ఈ వస్త్ర సముదాయం నిజానికి మనవి కాదు. ఇవన్నీ ఆ భగవంతుడు మనకు ప్రసాదించినవే ! అందుకే ప్రతీ మనిషీ, ఆ దేవదేవుణ్ణిపట్ల భక్తి, శ్రద్ధ, విశ్వాసంతో మెలగాలి". అంటాడాయన.

ఇటువంటి మాటలు, బోధనలు శ్రీసాయి సద్గురుడు గాక, యింకెవరు చెప్పగలరు?...పైన చెప్పిన వన్నీ తాను యిచ్చినవే అన్నది ఆయన పలుకుల్లోని సారాంశమని మనం గ్రహించి, అఖండానంద, సచ్చిదానంద సద్గురుడైన శ్రీసాయినాథుని పాదప్రద్మములకు శరణుజొచ్చి,

"శ్రీ సాయీ శరణం..బాబా..శరణం..శరణం..." అంటూ వినమ్రంగా మొక్కుకుందాం !!...

జై సాయినాథ ! జైజై శిరిడీ సాయినాథ !!!...

□

# దాబోల్కర్ శిరిడీ ప్రయాణం

సురేంద్ర బాబు. కొవ్వూరు.



హేమాద్‌పంతు అసలు పేరు గోవిందారావు రఘునాద్ దాబోల్కర్. వీరిని అన్నాసాహెబ్ అని పిలిచేవారు (ప్రముఖ సాయిభక్తులు కాకాసాహెబ్ దీక్షిత్, నానాసాహెబ్ చందోర్కర్ వీరిస్నేహితులు. శిరిడీలో “సాయిబాబా” అనే మహాత్ముడు వెలసి ఉన్నాడనీ వారి దర్శనం చేసుకోమని, వీరు దాబోల్కర్‌ను పోరు పెడ్తుండేవారు. దాబోల్కర్ తనకు అవకాశం దొరికినప్పుడు తప్పక వెళ్ళివస్తానని చెబుతూ వచ్చారు. ఈ లోగా లోనానా అనే గ్రామంలో నున్న తన మిత్రుడి కుమారునికి తీవ్రంగా జబ్బుచేసి ప్రమాదస్థితి ఏర్పడింది. ఎంతోమంది ప్రముఖవైద్యులచే చికిత్స చేయించాడు. ఏ వైద్య చికిత్సకు అది లొంగలేదు. మంత్రాలు, తంత్రాలు కూడ పనిచేయలేదు. చివరకు అతను తన గురువు నాశ్రయించారు. గురువుకూడ ఏమీ చేయలేకపోయాడు. అతని కుమారుడు మరణించాడు. తన స్నేహితుని కుమారుని రక్షించలేని గురువు యొక్క అవశ్యకత ఏముందని దాబోల్కర్ ప్రశ్నించుకున్నాడు. గురువు మనకేమీ సహాయం చేయలేనప్పుడు తను శిరిడీ వెళ్ళినా ప్రయోజనమేముంది? ఏ గురువు నాశ్రయించిన ఫలితం ఇంతే కదా, అని తలపోస్తూ తన శిరిడీ ప్రయాణం వాయిదా వేసుకున్నాడు.



కానీ చందోర్కర్ ఒకనాడు తనను బాంద్రాలో కలిసి, సాయిబాబా అందరి లాంటివాడు కాదని, వారొక గొప్ప సిద్ధిపురుషుడని, సమర్థ సద్గురువని చెప్పి అతనిని శిరిడీ వెళ్ళడానికి ఒప్పించాడు. ఒకనాడు దాబోల్కర్ శిరిడీ వెళ్ళడానికి నిశ్చయించుకొని దాదర్‌కు టిక్కెట్టుకొని రైలు ఎక్కాడు. స్టేషన్‌లో మహమ్మదీయుడొకడు తటస్థపడి, మన్మాడ్ ఎక్స్‌ప్రెస్ దాదర్‌లో ఆగదని తనను నేరుగా బోర్ బందర్ వెళ్లమని సలహా ఇచ్చి వెళ్ళిపోయాడు.

అతని సలహామేరకు దాబోల్కర్ బోర్‌బందర్ వెళ్ళి రైలు మారి మరసటి ఉదయానికి శిరిడీ చేరుకున్నాడు. తను దాదర్‌లో దిగుంటే రైలు దొరకక నానా అవస్థలు పడవలసి వచ్చేది. ఆమహామదీయుడు తప్పక బాబాచే పంపబడి వుంటాడని, వారి అనుగ్రహం తను వారిని కలుసుకోకముందే లభించిందని దాబోల్కర్ తలచాడు.

కాకాసాహెబ్ దీక్షిత్ అతని కోసం శిరిడీలో నిరీక్షిస్తూ కనిపించాడు. దాబోల్కర్‌కు సాఠెవాడాలో బస ఏర్పాటు చేయబడింది. అప్పుడే మశీదునుండి వచ్చిన తాత్యాసాహెబ్ నూల్కర్, సాయి వీధి చివర్లో ఉన్నారని, ధూళి దర్శనం చేసుకోమని చెప్పాడు. దాబోల్కర్, పరుగున వెళ్లి బాబాపాదాలపై బడి నమస్కరించాడు. దర్శన మాత్రం చేతనే దాబోల్కర్‌లో మార్పు వచ్చింది. కలతలన్ని మాయమై మనస్సు ప్రశాంతత పొందింది. తనకు ఈ భాగ్యం ప్రసాదించిన వారికి ఋణపడి ఉండాలని అతను తలచాడు. పూర్వజన్మ సుకృతం వల్లనే బాబా దర్శనం లభిస్తుందని, వారి దర్శన భాగ్యంవలన పాపచింతలన్నీ మాయమై, ప్రాపంచిక విషయాలపై విరక్తి కలుగుతుందని దాబోల్కర్ ప్రకటించాడు.

**వాగ్వివాదములు-హేమాద్పంతు అను పేరు సార్థకమగుట**

శిరిడీ వచ్చిన మొదటి రోజు, వాడాలో గురువు యొక్క అవశ్యత గూర్చి బాలసాహెబ్ బాటేతో దాబోల్కర్ వాదించడం మొదలు పెట్టాడు. మనిషి మనుగడకు గురువుయొక్క అవసరంలేదని తనువాదించాడు. బాటే దీనిని వ్యతిరేకించాడు. గురువుయొక్క అవశ్యకత ఉందని ఇతను వాదించాడు. ఈ వాదములు క్రమేణా తీవ్రస్థాయికి చేరుకున్నాయి. అర్ధ రాత్రి వరకు వాదించి, వాదించి అలసిపోయి ఊరకుండిపోయేరే తప్ప వాద మెటు తెగలేదు. మరుసటి ఉదయం అందరితో కలిసి బాబా దర్శనార్థమై మశీదుకు వెళ్లేడు. బాబా కాకాసాహెబ్ దీక్షిత్‌తో "రాత్రి వాడాలో వాగ్వివాదా లేవో జరుగుతున్నట్లు ఉన్నాయి. దేన్ని గురించి?" దాబోల్కర్‌ను చూపిస్తూ "ఈ హేమద్పం ఏమంటున్నాడు?" అని ప్రశ్నించారు. దాబోల్కర్ ఆశ్చర్యంలో మునిగి పోయాడు. మశీదుకు దూరంగా నున్న వాడాలో జరిగిన విషయాలన్నీ వారికి తెలిసి పోయాయంటే, వారు సర్వజ్ఞులని అర్థమైంది, కాస్త ఆలోచించిన తనను ఎందుకు హేమాద్పంతుతో పోల్చారో కూడా అర్థమైంది. హెమద్పంతిం, హేమాద్రపంత్ అనుదానికి పొట్టిపేరు. దేవగిరి పాలించిన యాదవ రాజుల కొలువులో మంత్రివర్యులు, మహామేధావి, పండితుడు, చతుర్వరచింతామణి రాజప్రశస్థి అనే గొప్ప గ్రంథాలు రచించారు. పద్దులు వ్రాయడంలో కొత్త పద్ధతిని, మోడీ అనే మరాఠీ షార్టుహాండ్‌ను కనుగొన్నాడు. అంతటి మహానీయునితో తనను పోల్చడంలో బాబా ఉద్దేశ్యం కూడ అర్థమైంది. తెలిసి తెలియని జ్ఞానంతో తనే పండితుడని భావించి వాదించే వారిని గొప్పపండితులతో పోల్చి వ్యాఖ్యానించడం ఆనవాయితీ అలాగే బాబా తన అహంకారాన్ని అంతమొందించడానికే అలా సంభోదించారని కూడ అర్థమైంది. కానీ చిత్రంగా



అప్పటినుండి తనపేరు హేమద్పంతుగానే స్థిరపడి పోయింది. అందరూ ఆపేరుతోనే పిలివడం మొదలు పెట్టారు.

మరుసటి రోజు బాబా గురువు యొక్క అవశ్యకత గురించి చెప్పేరు. అరణ్యాలలో తిరుగుతున్నప్పుడు మార్గదర్శి (దారి చూపే వాడు) లేకుంటే ఎలా మనం దారి తప్పి క్రూరమృగాలబారిన పడతామో అలాగే గురువు లేకుంటే చిక్కుల పాల్పడి గమ్యం చేరుకోలేమని, ఆత్మసాక్షాత్కారం, పరమార్థం గురువు ద్వారా సాధ్యపడుతుందని చెప్పేరు. హేమాద్పంతు తను వాడాలో చేసిన వాగ్వివాదానికి బాబా పై విధంగా సమాధాన మిచ్చి తనకు బోధన చేశారని తెలుసుకున్నాడు.

## శ్రీషిర్డీసాయి గాయత్రి మహామంత్రము

**డా॥ ఆకొండి విశ్వనాథం**

**ఓం సాయీశ్వరాయ విద్మహే షిర్డి దేవాయ ధీమహి !**
**తన్నో స్సాయీ ప్రబోదయాత్ ॥**

వేదవేదాంతరససార కిరీటమే "ఓం" ప్రణవము సాయీశ్వరునిగా అవతరించెను. ఆ ఓంకార పరబ్రహ్మయు శిర్డిసాయి. ఆ సచ్చిదానంద స్వరూపుడగు సాయిభగవానులే మా యొక్క బుద్ధులను, సదాలోచనలయందు సత్కర్మాచరణల యందు సత్కర్మానుష్ఠానములందు ప్రేరణ చేయునట్లు ప్రార్థించుచున్నాను.

# భీమాజీపాటిలు

సాయి తత్వప్రచారపదంలో,
ఎస్.వి. రమణ, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.మదనపల్లి

భగవద్గీతలో శ్రీకృష్ణభగవానుడు అర్జునుణ్ణి నిమిత్త మాత్రంగా పెట్టుకొని భక్తులకు గీతను బోధించినాడు. సచ్చరిత్రలో హేమాదిపంతును నిమిత్తమాత్రంగా పెట్టుకొని సాయి భక్తులందరికి సాయి గీత (సచ్చరిత్ర) అందించడం జరిగింది. ఈ విధంగా తన భక్తులకు (బిడ్డలకు) ఎప్పుడెపుడు ఏది అవసరమో అపుడు బాబా (తల్లి) ఎవరినో ఒకరిని నిమిత్తమాత్రంగా నిర్ణయించుకొని వారి ద్వారా తను ఇవ్వవలసిన దానిని అందిస్తూ ఉంటారు.

1909వ సం॥లో జున్నూరు తాలూకా నారయణగావ్ వాస్తవ్యులు క్షయవ్యాధితో బాధపడుతూ అన్నిరకములైన ఔషధములు సేవించినా జబ్బునయము కాకపోగా బాబాకీర్తి, ఆయన అమృతతుల్యమైన ప్రేమను విని శిరిడికి రావడం జరుగుతుంది. అతని అవస్థ చూసి భక్తులు బాబాతో చెప్పినా బాబా అది వాడి పూర్వజన్మకర్మ అనుభవించవలసినదే నేనేమి చేయలేనని చెప్పడం జరుగుతుంది. ఇక్కడ మనం గమనించవలసినది. తల్లికి నిజమైన ప్రేమ జనించినపుడు బిడ్డను గిల్లి ఏడిపించి తన హృదయానికి హత్తుకొంటుంది. ఆవిధంగా భీమాజీకీ పాటిలులో వున్న శ్రద్ధ విశ్వాసాలను బయటకు లాగడం జరుగుతుంది. భీమాజీ తనకు వేరే దిక్కులేదని మొరపెట్టుకొనగా తల్లిలాంటి బాబా దయతో నీ కీడు రోజులు ముగిసినవి. ఎవరైతే ఈ ద్వారకమాయి



ఒడిలో కాలుపెట్టుతారో వారి పాపంక్షయం తొలగిపోయి; స్వస్థతపొందుతారు అని అభయమిచ్చి రెండు స్వపానుభవములతో పాటిలు రోగము నయం చేస్తారు. పాటిలు స్వగ్రామమునకు పోయి సాయి సత్యవ్రతము ప్రారంబిస్తారు. ఈనాడు మనమందరము సాయి సత్యవ్రతాన్ని చేసుకొంటున్నాము అంటే ఆనాడు భీమాజీ పాటిలును నిమిత్తమాత్రంగా పెట్టుకొని బాబావారు మనికిచ్చిన దివ్యప్రసాదము సాయికి నమస్సుమాంజలి.

## భగవద్గీత నుండి కొన్ని ముఖ్యాంశాలు



1. ఆత్మవిశ్వాసము. అది అన్నికాలములయందును ఉండును. (అది శరీర పతనముతో నశించునది కాదు)
2. ధీరుడైనవాడు సుఖదుఃఖములను సమానముగా చూచును.
3. జీవాత్మకు ఈ దేహమునందు కౌమారము, యౌవనము, వార్ధక్యము ఉన్నట్లే మరియొక దేహప్రాప్తియు కలుగును.
4. ఆత్మ ఆజన్మ, నిత్యము, శాశ్వతము, పురాతనము, శరీరము చంపబడినను ఇది చావదు.
5. మానవుడు జీర్ణవస్త్రములను త్యజించి, నూతన వస్త్రములను ధరించినట్లు జీవాత్మ పాత శరీరములను వీడి నూతన శరీరములను పొందును.
6. ఆత్మను శస్త్రములు ఛేదింపజాలవు. అగ్ని దహింపజాలదు, నీరు తడపజాలదు, వాయువు ఆరిపోవునట్లు చేయజాలదు.
7. పుట్టినవానికి మరణము తప్పదు. మరణించినవానికి పునర్జన్మ తప్పదు. కనుక అపరిహార్యములైన విషయములయందు నీవు శోకించవలదు.
8. సమత్వబుద్ధియుక్తుడైనవాడు పుణ్యపాపములను రెండింటిని ఈ లోకమునందే త్యజించును. అనగా కర్మఫలములు వానికి అంటవు.

( 'సాయిభక్తమాల' అను గ్రంథము నుండి .... )

# భాగోజీ శిందే

**చరణ్ జనమంచి**

*(గత సంచిక తరువాత భాగం)*



**అసలు పేరు** : **భాగోజీ శిందే**

**పిలవబడిన పేరు** : **భాగ్య**

**వృత్తి** : **సాయి సేవకుడు**

**నివాసస్థలం** : **షిర్డీ**


**బాబాను దర్శించిన సం॥** : **1858**

కుష్ఠురోగంతో షిరిడీలో నివసిస్తున్న భాగోజీశిందేకి సాయిబాబా తన స్పర్శచే కుష్టురోగం నుంచి విముక్తి కల్పించెను. అప్పటి నుంచి ఆ వింతను చూసి షిరిడీప్రజలు బాబాపై విశ్వాసం పెంచుకోసాగిరి. కుష్ఠువ్యాధి నయమగుటచే సాయిబాబాను వదిలి ఎక్కడకూ వెళ్లలేక తనకు జీవితము ప్రసాదించిన బాబాకు ప్రత్యక్షముగా సేవచేసుకొనెను.

బాబా ప్రతినిత్యం ధునివద్ద కూర్చోగానే భాగోజీ శిందే సేవాకార్యం ప్రారంభించేవాడు. అతడు బాబా చెంతనే ఉండి బాబా లెండీవనమునకు పోవునప్పుడు బాబా తలపై గొడుగుపట్టుకొని వెంట వెళ్లేవాడు. బాగోజీ శిందే బాబా సేవకులందరిలో మొదటివాడు, బాబా గూర్చి పూర్తిగా తెలిసినవాడు.

ఒకసారి బాబా తన చేతిని ధునిలో పెట్టెను. శ్యామా అది గమనించి





బాబాను వెనుకకు లాగెను. "ఇదేమి బాబా ఇలా చేసితివి !" అని అడుగగా **"నా భక్తురాలు తన ఒడిలో ఉన్న బిడ్డ విషయం మరచి భర్త పిలుపునకు కదిలెను. ఆ ఒడిలోని బిడ్డ మండుచున్న కొలిమిలో పడెను. ఆ బిడ్డ ప్రాణం రక్షించుటకై నేను ఈ కార్యం చేసితిని"** అని తెలిపెను. శ్యామా ద్వారా విషయం తెలిసి నానాసాహెబ్ డాక్టరును షిరిడీ తీసుకొనిరాగా, బాబా అనుమతించక పోవటంతో డాక్టర్ వచ్చిన దారినే వెనక్కి వెళ్లెను.

తనకు పునర్జన్మ ప్రసాదించిన, దేవునికి సేవ చేసుకొనే భాగ్యంగా భాగోజీ శిందే బాబాకు కాలినచోట ఆకువేసి కట్టుకట్టేడివాడు. బాబా **'అల్లాయే తన వైద్యుడని తనకేమాత్రం బాధ లేద'**ని తెలిపినా భాగోజీశిందే కట్టుకట్టెడి వాడు. (సశేషం)


## చందాదారులకు మనవి

**కొత్త చందాదారులకు, పాతచందా రెన్యూవల్ చేయువారికి శ్రీసాయిదర్శన్ ప్రతినెల, సం॥రం పాటు మరియు 5 అధ్యాత్మిక పుస్తకములు, పోకెట్ కేలండరు ఊది పంపబడును.**

**పాత చందాదారులు తమ చందా నెంబరు మనియార్డరు కూపనులో వ్రాయండి.**

**SRI SAI DARSHAN**
**Dammaiguda , Hyderabad - 500 083**

# “జ్ఞాన స్వరూపుడు” సాయి

**కొప్పిశెట్టి సూర్యనారాయణ,** పి.ధర్మవరం, విశాఖజిల్లా.



శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడగు పరాత్పరుడు ఏ రూపంలో, ఏ ప్రదేశంలో, ఏ కాలంలో ఆవిర్భవిస్తూ సృష్టి జీవుల్ని కాపాడదలచుకొన్నాడో గ్రహించే శక్తి సామాన్యులమైన మన కర్థం కాదు!
జ్ఞానస్వరూపుడైన శ్రీకృష్ణ పరమాత్మ(జగద్గురువు) జ్ఞానపిపాసియైన అర్జునునకు (జ్ఞానహీనుడైన శిష్యునికి) జ్ఞాన స్వరూపాన్ని కూలంకషంగా విపులీకరించడమే గీతా సారాంశము.“యదాయదాహి ధర్మస్య...తదాత్మానం సృజామ్యహం” అనే శ్లోకంలో ఆ పరమాత్మయొక్క అవతార రహస్యాన్ని అర్జునుడికి తెలిపాడు.

కాబట్టి ఆయన సంకల్పంతో షిరిడీ భూముల్లో ‘జ్ఞానయోగి’గా సాయి సద్గురుని రూపంలో అవతరించి, సర్వమత సామరస్యాన్ని సాధించి, అమాయక, అనాథజన సమూహానికి ఆధారముగా నిలిచి శాశ్వతమైన ఆనందాన్ని, ప్రశాంతతను ప్రసాదించాడు!

‘జ్ఞానము’ అంటే ఏమిటి? ‘జ్ఞాని’ అనగా ఎవరు? అనే విషయాన్ని మనం గ్రహించాలి. భగవంతునియొక్క తత్త్వాన్ని గ్రహించగలగడమే జ్ఞానము! తత్+త్వమ్=తత్త్వమ్. అంటే తత్=ఈ సృష్టికి మూలభూతమైనవాడే; త్వమ్=నీవు! అని.



సకల చరాచర భూతచయానికి మూలమైన భగవంతుడు ఎవడోకాదు! ఎచ్చటనో లేదు! నీలోనే అంతర్లీనంగా ఉన్నాడు!వాడునీవే నీవు వాడే ! “అన్తశ్చరతి భూతేషు” అని వేదాలు చెబుతున్నాయి గదా! కాబట్టి సర్వజీవుల్లోనూ పరమాత్మ, పరమాత్మలో సర్వజీవులూ మిళితమై యున్నప్పుడు–ప్రతి జీవిలోనూ, తనలోనూ పరమాత్మను దర్శించగలగడమే జ్ఞానము! వాడే జ్ఞాని! తత్త్వదర్శి!

గీతలో పరమాత్మకూడా. తత్త్వదర్శినే సేవించమంటాడు. సాయీశ్వరుడు కూడా ఎన్నో సందర్భాల్లో–‘నిజమైన ఫకీరు చాల అరుదు “అని చెప్పడంలో గల పరమార్థం ఇదే ! ‘నిజమైన ఫకీరు అంటే ‘నిజమైన జ్ఞాని అని అర్థం.

ఇలాంటి జ్ఞానం కలిగి జీవైక్యాన్ని సాధించగలగడం పురా కృత పుణ్య విశేషమే ! ఇలాంటి జ్ఞానం గురు అనుగ్రహం ద్వారా అనుభవ పూర్వకంగానే మనకు కలగాలి! కేవలం ఏదో మంత్రోపదేశం చేయడం వల్ల లభించడం అసంభవం! ఒకసారి రాధాబాయి సాయిని “ఒక గురువుగా ఏదైనా ఉపదేశించండి” అని కోరినప్పుడు ఆయన ఉద్దేశ్యాన్ని ఆయన మాటల్లోనే గ్రహిద్దాం !
అమ్మా ! నా గురువు గొప్ప యోగి! దయా మయుడు. వారి నుండి నేను ఉపదేశాన్ని కోరి 12 సం॥లు సేవించాను. కాని ఆయన నాకు ఏ మంత్రమూ ఉపదేశించలేదు. నా తల బోడిచేయించి, రెండు పైసలు దక్షిణ కోరారు. ఆయన కోరిన దక్షిణ అంటే ధనం కాదు. మొదటి పైసా నిష్ఠ! అంటే స్థిరమైన విశ్వాసము అది సమర్పించాను. ఆ ప్రేమ మూర్తి ఎప్పుడూ ధ్యానంలో

ఉండేవారు. ఆయనను చూస్తూ నన్ను నేను మరచిపోయేవాణ్ణి!

ఈ ప్రేమయే, ఈ విశ్వాసమే నిష్ఠ! ఇక ఆయన కోరిన రెండవపైసా సబూరి అదే పట్టుదలతో కూడిన ఓరిమి! అది సర్వపాపాలను, కష్టాలను తొలగించి విజయాన్నిస్తుంది. విశ్వాసానికి ఇది సోదరి! నేను దీనిని కూడా ఆయనకు సమర్పించాను. ఆయన కృపకోసం వేచియున్నాను. ఆయన తమ మనోదృష్టిని నాపై నిలిపి, నన్నుద్ధరించారు. అంతే! నా ప్రయత్నమేమీ లేకుండానే వారి కృప వలన నాకీ స్థితి కలిగింది. మరి ఆయనే నాకేమంత్రమూ ఉపదేశించనప్పుడు నేను మాత్రం నీకు ఏ మంత్రాన్ని ఉపదేశించేది? కాబట్టి అలాంటి ఆశలు పెట్టుకోవద్దు. నీవు చేయవలసింది ఒక్కటే నన్ను గురించి సదా ప్రేమతో చింతన చేస్తూ ఉండు. నేను కూడా మా గురువు లాగే నీపై దృష్టి నిలుపుతాను. అదే పరమార్థము!"అన్నారు సాయి! అచంచల విశ్వాసంతో ప్రేమమయదృక్కులతో నిరంతర చింతన చేస్తే, తప్పకుండా జ్ఞానసముపార్జనకు మార్గం సుగమం అవుతుందని దీని సారాంశము!

సాయీశ్వరుడు కూడా ఏ మంత్రాన్నీ, ఎవరికీ ఉపదేశించలేదు. తన ఆచరణ ద్వారానే జ్ఞానోపదేశాన్ని కలిగించేవారు. ముల్లును ముల్లు తోనే తియ్యాలి. పాత్రకు పట్టిన మసిని మట్టితోనే రుద్దిపోగొట్టాలి. అంటే ఆత్మానుభవంతోనే ఆత్మజ్ఞానాన్ని గ్రహించగలగాలి గాని కేవలం ఉపదేశం వల్ల కలిగేదికాదు! అటువంటి జ్ఞానియైన భక్తునికీ జ్ఞాన స్వరూపుడైన భగవంతునికీ ఇక భేదమే ముంటుంది.

బాపూసాహెబ్ జోగ్ ఒక సారి సాయిని "నా సేవ పూర్తయినట్లు గుర్తేమిటి?" అని అడిగితే సాయి" నీవూ సర్వసంబంధాలు విడిచి పెట్టి నాలాగే భిక్షువై జీవించడమే" అంటారు! దీనినే గీతలో, "నిరాశీర్యత చిత్తాత్మా..." అనే శ్లోకంతో ఫలితాన్ని కోరకుండా ఇతర విషయాలు గురించి ఆలోచింపకుండా భగవంతుని స్థానమైన ఆత్మను తప్ప మరి దేనియందైనా మమకారాన్ని పెంచుకోకుండా శరీర పోషణకు మాత్రమే కర్మల నాచరించే వానికి సంసార బంధమే ఉండదు" అంటాడు పరమాత్మ! మన సాయినాథుని జీవన విధానం అది కదా!

మరి సంసార బంధాల్లో ముందే చిక్కుకున్న మనం అలా దేన్నీ పట్టించుకోకుండా జీవన యాత్ర సాగించగలమా? అనేది పెద్ద ప్రశ్న ! ఈ సంసార సాగరాన్ని ఈదడానికి మనం ఎన్నో కోరికలను ఆ దేవ దేవుని ముందు విన్నవించుకొంటాం! అవి నెరవేరాలని ఆయన్ని అర్థిస్తాం!అంటే సంసారులకు కోరికలు తప్పవు గదా! అయితే ఈ బంధాలు ఆయనే మనకు తాగిలించాడో మన పూర్వ కర్మ బంధాల వల్ల మనమే తగిలించుకున్నామో మనకు తెలియదు గాని, ఆయన మనకు అప్పగించిన ఈ బాధ్యతలను నెరవేర్చుకోడానికి అసహాయులమూ, అశక్తులమూ అయిన మనం ఆయన్ని అర్థించక తప్పదు!

అందుకే సాయి అంటుండే వారట "ముందు నా దగ్గఱకు భక్తులు ఏవేవో కోరికలతో ఆశతో వస్తారు. అవి నెఱవేరిన తరువాత నెమ్మదిగా మనస్సుకుదటపడి నాపై మమకారాన్ని పెంచుకొంటారు. విశ్వాసంతో నన్ను ఆరాధిస్తారు. వారికి సహాయపడడం నాకు తప్పదు గదా"

ఆయన మనమీద ఉండే బాధ్యతను గమనించారు గదా! అటువంటి ఆత్మజ్ఞానిని సేవిస్తే చాలు మనకు జ్ఞానోదయం కలిగి మన జీవితాలు పునీతం

అవుతాయి! ఆయన తన ఆచరణల ద్వారా జ్ఞానాన్ని ఇంకా పొందలేనప్పుడే ఎవరు కోరిన దైవరూపాలలో వారికి దర్శనమిచ్చి సమర్థ సద్గురువుగా శాశ్వతంగా నిలిచారు సాయి!

శ్రీకృష్ణ పరమాత్మ కూడా అర్జునునికి గీతోపదేశం చేసిన తరువాత ఆ ఆత్మజ్ఞానాన్ని సుస్థిరం చేయడానికి విశ్వరూప సందర్శనం చేయించడంలో గల అంతరార్థం కూడా అదేనేమో!

భిక్షమెత్తి తెచ్చిన పదార్థాలను భగవంతునికి ధుని ద్వారా నివేదనం చేసి, క్రిమి కీటక జంతు మానవ భేదం లేకుండా అందరికీ పెట్టి, మిగిలిన దానిని తాను భుజించి, సర్వజీవ సమానత్వాన్ని చాటినాడు. సమాధి పొందేవరకు 'భిక్షువు' గానే జీవయాత్రను సాగించి, జ్ఞాన స్వరూపాన్ని అంతర్గతంగా మనకు బోధించిన ఆత్మజ్ఞాని. మన సాయీశ్వరుడని భక్తులు గ్రహించే ఉంటారు.

అటువంటి మహా మహుని సేవించి, తరించగలిగే అదృష్టం ఎన్ని జన్మల పుణ్యవిశేషమో అని ఆయన్ని విశ్వసించిన వారికే తెలుసు!

**తే॥గీ॥ గురుల కరణార్ద్రదృక్కులన్ కోరు కొనుచు,**
**నిష్ఠయు, సబూరి దక్షిణ నియతినిడగ,**
**జ్ఞాన దీప్తులు వెలసి, అజ్ఞాన ముడుగు!**
**భక్త వరుల కు నింకేమి వలయునయ్యా?**
**శ్రీసమర్థసద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై !**
**సర్వే జనాస్సుఖినో భవంతు!**



# శ్రీసాయిదర్శనం

**ఆర్.కైలాసరావు, శ్రీ షిర్డిసాయి మందిర్, ఉప్పాడ - 533 448.**



అఖిలాండ కోటిబ్రహ్మాండ నాయకుడు, సచ్చిదానంద స్వరూపుడు, సమర్థ సద్గురుడు అయిన శ్రీసాయి తాను సశరీరులుగా శిరిడీలో వున్న కాలంలో అజ్ఞానులైన మానవులు తమను తాము ఉద్ధరించుకోవడానికి ఏంచెయ్యాలో, ఎలా చెయ్యాలో చెప్పారు, చేసి చూపారు. ఆయన కరుణతో మనకందించిన ఈమార్గాన్ని గ్రహించి, అర్థం చేసుకొని, ఆచరణలో పెట్టడమే అసలయిన సాయిదర్శనం.

కానీ నేడు అనేకమంది సాయిబోధనలను తమ కనుకూలంగా మార్చుకొని, అర్థాలు మార్చి తమ వ్యక్తి గత ప్రాభల్యానికి, లౌకిక ఉన్నతికి వాడుకోవడం విచార కరం. దాని వల్ల వారే గాక, వారి ననుసరించిన వారుకూడ దారితప్పిమాయమయమైన జగత్తనే అరణ్యంలో దిక్కుతోచక తిరిగే వారవుతున్నారు.

శ్రీసాయి అనుగ్రహానికి పాత్రులయిన సాయిబిడ్డలు, సాయిభక్తులు, మహాత్ములు సాయి మార్గాన్ని గురించి చెప్పిన వివరణలు పుస్తకాల రూపంలో మనకు అందుబాటులో వున్నాయి కదా! వాటిని చదివి శ్రీసాయిని గురించి కొంతైనా తెలుసుకోండి.

శ్రీసాయి గురించి ఎవరు చెప్పినా, ఏంవ్రాసినా అది ఆయన అనుగ్రహమే. లేకుంటే గొంతు పలకదు, చెయ్యికదలదు. ఇది తిరుగులేని సత్యం. అందుకే దీనిలో ఏదయినా పనికొచ్చే విషయం వుంటే అది సాయి కృప అనీ ప్రసాదం అని గ్రహించి పనికి మాలిన విషయాలుంటే అవి ఈ అజ్ఞాని అహంభావ జనితాలని తెలుసుకొని వాటిని విడనాడండి. ఇక మహాత్ముల భావాలు మననం చేద్దాం.

శ్రీసాయి ఎప్పుడు, ఎవరికి, ఎక్కడ పుట్టాడనేది దేవరహస్యం కనుకనే ఎవరికీ అంతుచిక్కలేదేమో. అందుచే తల్లిదండ్రులు, కులమాతాలప్రసక్తే లేదని, అంతటా వున్న తాను మరల పుట్టవలసిన అవసరం ఏమిటని సాయి. చెపుతున్నారేమో. ఇదే విషయం కోర్టువిచారణలో సాయి చెప్పిన మాటలు నిర్ధారిస్తున్నాయని పెద్దలు అంటారు.

అందరూ తనను సాయి బాబా అని పిలుస్తారు అన్నారేగాని తన పేరు సాయిబాబా అని చెప్పలేదు. అంటే ఎవరు ఏ పేరుతో పిలిస్తే అదే ఆయన పేరన్నమాట. నామరహితుడుగదా.

నా తండ్రి సాయిబాబాయే అన్నారు. తండ్రీ ఆయనే, పుత్రుడూ ఆయనే. అంటే పుట్టుక లేని వాడనే కదా! మతం కబీరు అన్నారు. కబీరు అంటే భక్తికి మానవ రూపే కదా! మతం అంటే ఇష్టమని అర్థం వుందికదా? అంటే ఆయనకు ఇష్టమయింది భక్తి అని భావమేమో నాకులం దైవం అన్నారు దైవం ఏకులంవాడు? దైవానికి కులా లున్నాయా? అంటే ఆయనే దైవం అని చెప్పారేమో. నా వయస్సు లక్షల సంవత్సరాలు అన్నారు. అంటే ఆయనకు



వయస్సేలేదు. కాలమూ ఆయనే, కాలాతీతుడు ఆయనే అని అర్థం చేసుకోవాలేమో. "నీవూ నేనూ అనేక జన్మలెత్తాం. నాకు జ్ఞాపకం వున్నాయి. నీకు లేవు" అన్నారు. అంటే తన సంకల్పంతో అనేక అవతారాలు ఎత్తారన్నమాట.

ఇప్పుడు శ్రీసాయి ఎవరన్నది నిర్ణయించవలసినది విజ్ఞులైన మీరే. ప్రకృతి పంచభూతాత్మకము ప్రకృతి అంతా దైవాజ్ఞ ననుసరించి క్రమపద్ధతిలో నడుస్తోంది. క్రమం తప్పితే ప్రళయమే! ప్రకృతినిశాశించగలవాడు దైవమొక్కడే. సాయి ఆజ్ఞతో భయంకరమైన గాలివాన ఆగిపోలేదా? బాబా లీలను చూడాలని వచ్చిన భక్తుని కోర్కె తీర్చడానికి గాలివాన సృష్టించలేదా? ఎగిసిపడే అగ్గిజ్వాలలను మాటమాత్రం చేత అదుపుచేయలేదా? అనేక పంటకుప్పల మధ్యనున్న ఒక్కకుప్పకు మాత్రమే అగిన్ని పరిమితం చేయలేదా? ధుని పెద్దగా వెలుగుతుండగా, మండువేసవిలో మసీదులోని గాలి చల్ల బడలేదా? భూమి నుండి నీరు, నిప్పు సృష్టించలేదా? అగ్నిని చల్లార్చే నీటితో దీపాలు వెలిగించలేదా? ఇలా ప్రకృతిని శాసించగల ఆయన పరమాత్మగాక మరెవరు?

ఎందరో, ఎన్నోరోగాలనుండి ఆయన విభూతి ప్రసాదం వల్ల, మాటవల్ల, కరుణా దృష్టివల్ల. రక్షింపబడ్డారు కదా. దిగు అని ఆజ్ఞాపించగానే శ్యామా శరీరంలోకి ప్రాకిన పాము విషం క్రిందకు దిగలేదా? కుష్టురోగి భాగోజీ, క్షయరోగి భీమాజీ రక్షింపబడలేదా. ఆయన కరుణవల్ల ఎందరో గుడ్డివారు చూడగలిగారని, మూగవారు మాట్లాడ గలిగారని, విన్నాం, చదివాం. శరణాగతులను బాధల నుండి విముక్తులను చేయటానికి ఎంతటి

కర్మఫలాన్నయినా తొలగించ గల శక్తి ఆ పరబ్రహ్మకు తప్ప ఎవరికి వుంటుంది.

ఆయన కరుణ, ఆయన సన్నిధి ఉపాసనీబాబా, గాడ్డీమహరాజ్ మొదలైన వారిని మహాత్ములుగా, శ్యామా, బూటే, దీక్షిత్, హేమాద్పంత్ మొదలైన వారిని భక్తులుగా, జ్ఞానులుగా మార్చింది. ఆయన చేత భగత్ అని పిలువబడ్డ మహల్సా, వీడే అసలయిన భక్తుడు అనిపించుకున్న మేఘుడు, నవ విధ భక్తులచే అనుగ్రహించబడ్డ లక్ష్మీభాయి మొదలైనా వారిని ఉద్ధరించినది ఆయనే కదా? ఈనాటికీ ఎందరికో జ్ఞానాన్ని ప్రసాదిస్తున్న శ్రీసాయి అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు కాదా?

సాయి ఏంచెయ్యమన్నాడో గ్రహించండి. ఆయన ఆజ్ఞలు పాటించండి. ఆయనకు సర్వశ్యశరణాగతి చేయండి మీసేవలతో ఆయనను ఋణగ్రస్తుణ్ణి చేయండి. ఆయన పాదాలు విడువకుండా, పూర్తి నమ్మకంతో, భక్తితో ఆయన మనసుకరిగిస్తే జ్ఞానాన్ని కరుణించడా? సద్గతి చూపడా? ఇవ్వడానికి తానెప్పడూసిద్ధమేనన్నాడు. అందుకు తగిన స్థితిని మనం పొందాలి గదా. ఆ స్థితిని కలిగించమని పదేపదే వేడు కొందాం. సర్వశ్య శరణా గతే అందుకు సాధనం.

శ్రీసాయీ పాహిమాం పాహిమాం పాహిమాం.

సచ్చిదానంద సమర్థ సద్గురూ

దాసోహం, దాసోహం, దాసోహం.

సదా సాయి సేవలో సాయిసేవకుడు



# గురువే-పరమాత్మ

ఆలూరి గోపాలరావు పొన్నూరు

గురువు లేకయే యెంత పుస్తక జ్ఞాన మున్నను ఆత్మసాక్షాత్కారము లభించదనుట అందరికి తెలిసినదే. వి. హెచ్. ఠాకూర్ అనునతనికి అప్పాయను కన్నడ యోగి విచారసాగరమును వేదాంత గ్రంధమును చదువమని చెప్పిరి. దానిని అతడు చదువు చుండెను. అటుతరువాత ఒకసారి శ్రీసాయిబాబాను అతను దర్శించినాడు. అప్పుడు బాబా అతనికిట్లు బోధించిరి. "ఇచ్చటి మార్గము (అధ్యాత్మిక మార్గము) అప్పా (కనడ యోగి) బోధించు నీతులంత సులభమైనది కాదు. ఈ అధ్యాత్మిక మార్గము మిగుల కఠినమైనది. కావలసినంత కృషి చేయవలసి యున్నది. ఊరకనే చదువుటవలన ప్రయోజనము లేదు. నీవు చదివిన దంతయు ఆలోచించి ఆచరణలో పెట్టవలెను. లేనిచో దానివలన ప్రయోజనముండదు. గురువు యొక్క ఆశీర్వాదము లేని ఉత్తపుస్తక జ్ఞానము ప్రయోజనము లేదు" అని బోధించిరి. దీనినే శ్రవణం–మననం– నిధి ధ్యాసలు అందురు. ఇవి ప్రతి విషయములోను యున్ననే కాని ఆచరణలో మార్పురాదని బాబా బోధచేసి, అధ్యాత్మిక మార్గములో గురువు అవసరము అనియు బాబా స్పష్టపరచిరి.

నిష్ఠ–సబూరి.

ఒక గురువును మనము ఆశ్రయించినప్పుడు మనకు సర్వస్వము ఆ గురువేనని, పరమాత్మయు ఆ గురువేనని, ఆ గురువు మాటను అక్షరాల పాటించవలెనని, తన శరీరము ఆ గురు సేవకేయని, గురువును స్మరించకుండా

ఏ పని చేయరాదని, దేనిని తినరాదని, వేయేల తనకంటు ప్రతి పత్తియేమి యుండక తనకు సర్వస్వము గురువేనని తెలియవలెను. దీనినే నిష్ఠ-సబూరితో గురువును సేవించుట అని అందురు.

గురువే పరమాత్మ. గురువుకు మించిన వారు మరియెవరు శిష్యునకుండరు. ఒకసారి ఒక గురువును మనము ఆశ్రయించిన అధ్యాత్మిక మార్గములో అతనిని వదలరాదు. మరియొక గురువును ఆశ్రయించరాదు. ఆ గురువే సర్వస్వము అట్టి సద్గురువు తానెచ్చటనున్నను ఆశిష్యుని ఎల్లప్పుడు వీక్షించుచునే యుండును. అతని అధ్యాత్మిక మార్గమును సుగమము చేయుచునే యుండును. గురువు దగ్గర లేరే యని శిష్యుడు భ్రమపడరాదు. అదే బాబా చెప్పినది. "నేను ఎల్లప్పుడు నీ చెంతలేనా" ! అని బాబా అనుట శిష్యుడు తెలుసుకోవాలి. గురువు భౌతికముగా తన దగ్గర లేకపోయిన వారి వీక్షణములు ఎల్లప్పుడు ఆ శిష్యునిపై యుండును. అతను చేయున దంతయు ఆ గురువుకు తెలియుచునే యుండును. కనుక తన గురువు తన వద్ద లేడని తలచక తాను చేయు పని ప్రతీది ఆయనకు తెలియచున్నదనీ భావనతో చేయాలి. తాను ఏది తిన్నా తన గురువునకు ముందుగా అర్పించుకునే పవిత్రమై ఆ ప్రసాదమును గురువు యొక్క భుక్తి శేషముగా భుజించవలెను. ఇది శిష్యునకు గురువుపై యుండవలసిన ఏకాగ్రతాభావము. ఈ విధానము శాస్త్ర సమ్మతము. సాయిభక్తులు బాబాను తమ గురువుగా భావించిన వారికి యుండవలసిన లక్షణము. వారీ విధానమును తూచ తప్పక పాటించవలెను.



# శ్రీకాశీనాథ్‌దూబే, పూనా-
# వీరి అనుభవము

నేను మొదట్లో సాధువులు,సన్యాసులను పట్టించుకునేవాడను కాదు. 1909వ సంవత్సరంలో ఒక రోజు ఒక స్త్రీ నన్ను కోపర్‌గాంలో కలసి నావద్ద నుండి 10 రూపాయలు అప్పు కోరినది. తాను ఔరంగాబాదు వెళ్ళుచున్నానని, అచ్చట నుండి తిరిగి వచ్చిన తరువాత 10 రూపాయిలు తిరిగి ఇచ్చి వేయుదునని చెప్పినది. షిరిడే గ్రామములో ఒక శక్తిమంతుడైన బాబా యున్నారని నాకు చెప్పినది. ఈ విషయము వినడం యిదే మొదటిసారి నాకు. తాను యిచ్చిన 10 రూపాయిలు అప్పు తిరిగి యిచ్చిన తరువాత ఆ మొత్తమును షిరిడీలో నున్న సాయిబాబాకు అర్పింతునని మనస్సులో అనుకొంటిని, నేను ఒక రోజు అనుకోకుండా ఔరంగాబాద్ వెళ్ళాను. నాకు యీయవలసిన 10 రూపాయలు ఆ స్త్రీ నాకు తిరిగి యిచ్చి వేసినది.

కొద్దిరోజుల తరువాత నేను షిరిడీలో నున్న సాయిబాబాను దర్శించుటకై వెళ్ళాను. కాని బాబాతో 10 రూపాయిలు అర్పించవలెనన్న నా కోరిక చెప్పలేదు. సాయిబాబా నన్ను దక్షిణ యిమ్మనికోరి మొదట 5 రూపాయలు, మళ్ళీ 2 రూపాయలు, మళ్ళీ 2 రూపాయలు, ఆఖరుగా 1 రూపాయలు తీసుకొనెను. తరువాత నన్ను దక్షిణ అడగలేదు. నా వద్ద నుండి యీ విధంగా నేను బాబాకు యివ్వవలెనను కొన్న 10 రూపాయలు బాబాయే వసూలు చేసుకున్నారు.

## శ్రీ శిరిడీ సాయిబాబా చరిత్రలో మనశ్చంచలత్వంగలవారు ఎందరో ఉన్నారు వారిలో కొందరు

1. శిరిడీ వెళ్ళిన మొదటి రోజులలో హేమాడ్‌పంత్(అన్నాసాహెబు దాభోల్కర్) అహంకారం కలిగి ఉంటాడు. మోక్షప్రాప్తికి గురువు అవశ్యకత ఎందుకని, స్వశక్తితో ముక్తిని పొందగలమని హేమాడ్‌పంతు అహంకారంతో వాదిస్తాడు.
2. రోహిల్లా దుర్బుద్ధి కలిగి ఉంటాడు.
3. పూజలు మానివేసిన భగవంతరావు క్షీరసాగరుడు.
4. బాబాకు నూనె ఇవ్వకూడదనే నిశ్చయంతో నూనెలేదని అసత్యమాడిన వ్యాపారులు.
5. బాబా తన శిష్యుడని చెప్పిన జౌహర్ ఆలీ
6. నానావల్లి బాబాను గద్దెదిగమని తను ఆ ఆసనంపై ఆసీనుడవుతాడు.
7. హాజీసిద్దీఖ్‌ఫాల్కె మక్కాయాత్ర చేసితిననే గర్వంతో దర్శనానికి వెళ్తాడు.
8. నాసిక్ నివాసియగు మూలేశాస్త్రి బాబాకు దక్షణ యిచ్చుటకు నిరాకరణతో బాబాను దర్శిస్తాడు.
9. బాబాకు నమస్కరించనని బాబాను దర్శించిన డాక్టరు.
10. సర్వఐశ్వర్యములుగల “రతన్‌జీ” సంతానం కోరికతో బాబాదరికి చేరుతాడు.
11. తలపై టోపి, అందమైన వస్త్రములు ధరించి హరికథ చెప్పుటకు అనుమతి పొందుటకై బాబా వద్దకేగిన దాసుగణు.



12. పిసినారియైన ధనికుడు బ్రహ్మజ్ఞానమును కోరుతూ బాబా వద్దకు వెళ్తాడు.
13. వ్యాపారంలో నష్టపడి, విచారగ్రస్తుడైన హరివినాయకసాఠే. స్నేహితుని సలహాపై బాబాను ఆశ్రయిస్తాడు.
14. నలుబది సంవత్సరముల నుండి గురుచరిత్రను పారాయణం చేసినను ఫలితం లేక పోవుటకు మనస్సున మథన పడిన హేమాడ్ పంత్.
15. బాబానుండి ఉపదేశంకోరి ఉపవాసముండిన శ్రీమతి రాధాబాయి దేశ్‌ముఖ్.
16. ఈశావాస్యోపనిషత్తు సారాంశమును గ్రహించలేక బాబాను ఆశ్రయించిన దాసుగణు.
17. మనస్సుకు శాంతిలేని అనంతరావు పాటుంకర్ బాబా ఆశీస్సులు కోరుతాడు.
18. బాబాకు దక్షణ యిచ్చి, పాదనమస్కారములుచేసి, చాటున బాబాను నిందించుచున్న పండరీపురం ప్లీడరు.
19. సర్పములవంటి జంతువులను చంపకూడదని ముక్తారామ్, చంపుటయే సబబు అనిని హేమాడ్‌పంత్ బాబాను ఆ సమస్యకు పరిష్కారమడుగుతారు.
20. యోగ శాస్త్రములకు సంబంధించిన గ్రంథములను చదివి, బాబా అనుగ్రహిస్తే ఎక్కువ సేపు సమాధిలో ఉండవచ్చునని శిరిడీ చేరిన ఒక విద్యార్థి.
21. మేకను చంపుటకు బాబా ఆజ్ఞను ఆచరించనిబడే బాబా మరియు శ్యామా.

22. బాబా పొత్తి కడుపును ఎక్కువ బలంతో తోముచున్న మావిశీబాయికి అడ్డుతగిలిన ఇతర భక్తులు .

23. ప్రత్తి మరియు ధాన్యం వ్యాపారంలో అధికంగా సంపదలను సంపాదించాలనుకున్న దాము అన్న.

24. కష్టాల కోర్చుకోలేక ప్రాణత్యాగానికి సిద్ధమైన అంబాడే కర్.

25. బాబాను ఆశ్రయించిన అందరిపైన వారి అనుగ్రహం ఉండునా? సంశయంతో బాబాను చేరిన దాము.

26. విష్ణుసహస్రనామములు చదవలేనినిన శ్యామా.

27. విష్ణుసహస్రనామములు నిత్యము చదివినప్పటికి మలిన మనస్సుడైన రామదాసి.

28. శివభక్తుడను మేఘుశ్యాముడు బాబా మహమ్మదీయుడనే దురభిప్రాయంకలవాడైనను సాఠె బలవంతంతో బాబా వద్ద కెళ్లాడు.

29. 1916వసంవత్సరంలో మదరాసు భజన సమాజము పేరాశతో బాబావద్దకు వెళ్లారు.

30. వైద్య విద్య పరిక్షలో తమ కుమారుడు తపుతాడని జ్యోతిష్కుని మాటకు కలతచెంది బాబాను ఆశ్రయించిన టెండూల్కర్ కుటుంబం.

31. తల్లిపై మమకారంగల సన్యాసి విజయానంద్.

32. భార్యను పోగొట్టుకొని, విరక్తి చెంది బాబాను ఆశ్రయించిన బలరామ్ మాన్కర్.

33. యొగుల యందు నమ్మకంలేని తాత్యాసాహెబు నూల్కర్.



34. బాబా సన్నిధానమునకు చేర్చిన జబ్బుతో బాధపడుచున్న పులి.

35. వింతలను కనిపెట్టుటకు శిరిడీ చేరిన కాకామహాజని స్నేహితుడు.

36. సంతానం లేక నిరాశ చెంది బాబా అనుగ్రహం కోసం శిరిడీ చేరిన సఖారామ్ భార్య.

37. గొప్ప పండితుడననే గర్వంతో బాబా చెంతనున్న నానా సాహెబు చందోర్కర్.

38. గోషాస్త్రీని చూచి మనశ్చాంచల్యం కలిగిన చందోర్కర్.

39. నాల్గుసంవత్సరాలు శిరిడీలో ఉండమని బాబా చెపె మూడు సంవత్సరాలు తరువాత శిరిడీ విడిచి వెళ్ళిన ఉపాసనీ బాబా.

40. శ్రీబాబాను ఆశ్రయించిన భక్తులలో కొందరు వారి దైనందిక కర్మలను విడిచి పెట్టెడివారు. బాబా మందలింపుతో భక్తులు మనశ్చాంచల్యం తొలగి మనోబలం చేకూరుతుంది.

తెలిసికొని తెలియక కాని మనము చేయవలసి కర్మలను (పనులను) చేయనప్పుడు సద్గురువు శిరిడీ సాయి బాబా మనకు సహకర్తిస్తారు. వారి అనుగ్రహం మనపై ఉండాలంటే నిరంతరం వారి నామస్మరణ చేయాలి. భక్తి విశ్వాలతో వారిని పూజించాలి. వారి మహిమలను తెలుసుకొనుటయే కాక, ఇతరులకు చెప్పాలి. ప్రతిపనికి తాను కర్తనని భావించకుండా. ప్రతిదీచేయువారు. బాబా అని భావించవలెను.

*శ్రీ తిరుమలశెట్టి వెంకట సుబ్బారావుగారు, వ్యవస్థాపకులు, శ్రీశిరిడీసాయిమందిరం, కొవ్వాడ (తూర్పుగోదావరి జిల్లా) వారిచే ప్రచురింపబడిన –*

– ***యం.పి.సాయినాథ్,*** *ఫ్లాట్ నెం.32, సాయినగర్ కాలనీ, గాంధీనగర్, హైద్రాబాద్-80, ఫోన్ : 2753 4805*

*గత సంచిక తరువాత భాగం*



## ఎన్నటికీ సజీవురాలే !

రాధాకృష్ణమాయి 1916లో మరణించింది. శవపరీక్ష చేసి కొపర్గాం వద్దనున్న గోదావరి ఒడ్డున దహనం చేశారు.

అసలు రాధాకృష్ణమాయి మరణాన్ని గూర్చి దుఃఖించకూడదు. అలా దుఃఖించటం సాయికి నచ్చదు. ఎందుకంటే ఆయి మరణానంతరం ఆమె చిన్ననాటి స్నేహితురాలు శ్రీమతి భిక్కుబాయి గోదావరిలో స్నానం చేసి, తన స్నేహితురాలి మరణానికి దుఃఖిస్తూ షిరిడీకి వచ్చింది. సాయికి పండ్లు పూలు సమర్పించింది. సాయి వాటిని స్వీకరించలేదు. ఆవిడ మరణానికి దుఃఖిస్తూ తెచ్చిన కానుకలు స్వీకరించను అని సాయి చెప్పారు.

## మరణానికి ముందే ఆయి శవదృశ్యం :

రహతాలోని కుశాల్ సేట్ యింటి వద్దనుండి సాయిబాబా తిరిగి





వస్తున్నారు. ఆయనతోపాటు వామన్, జోగ్, కాకాసాహెబ్ మొదలైనవారుకూడా వెంటవున్నారు. దారిలో వామన్‌కు ఒక దృశ్యం కనిపించింది. సాయిబాబా పాదాల వద్ద ఆకుపచ్చ బట్టలో చుట్టబడి వున్న ఒక శవం కనిపించింది. అది చూచిన వామన్‌కు సాయిబాబా ఎవరో ఒక రాక్షస ఫకీరును చంపారేమో అనిపించింది. ఆ దృశ్యాన్ని చూపించి సాయి "నీవు ఇక్కడ నుండి వెళ్ళు! ఈ ఫకీరు రాధాకృష్ణమాయిని చంపేశాడు. చూడు నా చరణాలవద్ద ఆ శవం!" అని చెప్పినట్లు వామన్ భావించాడు. ఆ దృశ్యం వామన్‌తో పాటు ప్రయాణం చేసిన కాకాసాహెబ్ మొదలైన వారికి కన్పించలేదు. వామన్ షిర్డీ విడిచి వెళ్ళిన 21వ రోజున రాధాకృష్ణమాయి మరణవార్త తెలిసింది.

## రాధాకృష్ణమాయికి మరణం వుందా?

సాయిబాబాను గురువుగా భావించి సేవించటంవల్లగాని, సాయి అపార కరుణవల్లగాని అతిమానుష శక్తులను ప్రదర్శించినవారు. ముగ్గురు–ఉపాసనీమహారాజ్, సాయి శరణానంద (వామన్) మరియు రాధాకృష్ణమాయి.

రాధాకృష్ణమాయి సజీవంగా ఉన్నప్పుడే సూక్ష్మ రూపంలోను, స్థూలరూపంలోను దర్శనమిచ్చిన సంఘటనలు ఉన్నాయి. అలాగే మరణానంతరంకూడా.



రాధాకృష్ణమాయితో సన్నిహితంగా వుండే సాయిబాబా భక్తుడు పురుషోత్తమ అవస్థే. వీరు హైకోర్టు జడ్జిగా పని చేశారు.

అవస్థే తన కుటుంబంతో 1918 మేలో షిరిడీ వెళ్ళి సాయి బాబాను దర్శించారు. అప్పుడు ఆయన రాధాకృష్ణమాయి నివసించిన గృహంలో బసచేశారు. సాయిబాబాకు పితలా అనే వంటకాన్ని నైవేద్యం పెడదామని వారు అనుకొన్నారు. అవస్థే వదిన, చెల్లెలు ఆ పనిలో వంట గదిలో ఉన్నారు. వారు వంటకై ఉపయోగించే కట్టెలు పచ్చిగా వున్నాయి. ఎంతకూ మండటంలేదు. గదంతా పొగ నిండుకున్నది. వంట చేస్తున్న వారిరువురు ఈ సమయంలో రాధాకృష్ణమాయి సహాయం చేస్తే బాగుంటుంది అనుకున్నారు. ఆమె మరణించిందని ఆలోచనే వారికి రాలేదు. వెంటనే రాధాకృష్ణమాయి వచ్చి ఆ కట్టెలను అంటించి నిప్పురాజేసి అదృశ్యమయ్యింది. అప్పుడు వారిరువురకు రాధాకృష్ణమాయి మరణించిందిగాదా అనే ఆలోచన వచ్చింది. కాని వారిరువురు ఆమెను ప్రత్యక్షంగా చూశారు. ఆమె దర్శనం కలిగినందుకు వారిద్దరు సంతోషించారు.

సాయి భక్తులు శివనేశన్‌స్వామి మొదలైన వారంతా తమ మరణానంతరం దర్శనం యిచ్చినట్లు సంఘటనలు వున్నాయి. అతీంద్రియ శక్తులుగల రాధాకృష్ణమాయి తనను మనస్ఫూర్తిగా తలచుకొన్నవారికి తమ నివాసంలోనే దర్శనం యివ్వటంలో ఆశ్చర్యం ఏమి వుంటుంది.

షిరిడీలోను, ఇతర ప్రదేశాల్లోని సాయి మందిరాల్లోను సాయి ఆరతులు, సేవలు జరుగుతున్నంతకాలం రాధాకృష్ణమాయి చిరంజీవియే! ఆ





ఆరతులను మనం మనస్ఫూర్తిగా సాయి మహారాజుకు యివ్వటమే సాయికి, రాధాకృష్ణమాయికి మనం యిచ్చే నివాళి!

## మరొక ఉదాహరణ !

ఆమెతో పాటు షిర్డీలో చాలకాలం నివసించిన హరిసీతారాం దీక్షితుగారు ఆమెను గూర్చి యిలా వ్రాశారు. "ఆమె వద్ద ధనమేమి లేకపోయినను, తన తనువు, మనసు సర్వస్వం సాయికి సమర్పించింది. షిరిడీ సంస్థానాన్ని శోభాయమానంగా చేసింది. కాని, దురదృష్టవశాత్తు 35 ఏళ్ళ ప్రాయంలోనే మరణించింది. ఆమె షిరిడిలో 8,9 సంవత్సరాలున్నది. కాని అంత తక్కువ కాలంలో ఆమె చేసిన సేవను మరొకరు 25 సంవత్సరాలకు కూడ చేయలేరు"

రాధాకృష్ణమాయి సమకాలీన భక్తుడు మోరేశ్వర్ వామన్ ప్రధాన్‌గారు "తన జీవిత కాలంలో ఆమె బాహ్య ప్రపంచ ఆడంబరాలకు లోను కాకుండా, శ్రీ సాయినాధుని అంతరంగాన్నెరిగిన భక్తురాలి వలె, శ్రీషిరిడి సాయి ప్రశాంత ఏకాంత వాతావరణం భగ్నం కాకుండా ప్రయత్నించింది. సంస్థానాన్ని నిర్వహించి తనదైన ప్రత్యేక శైలిని ప్రకటించుకొన్నది. ఆమె మరణంలో షిర్డీ సంస్థానం ఒక అపురూపవ్యక్తిని, కార్యనిర్వాహకురాలిని పోగొట్టుకున్నది" అని వ్రాశారు.

యం.బి.నింబాల్కర్‌గారు "రాధాకృష్ణమాయి ఉన్నత బ్రాహ్మణకులంలో పుట్టినా, సాయిబాబా నడిచే దారిలోని మానవ జంతు మలమూత్రాదులను తీసివేసే కనిష్ఠ కార్యాన్ని చేపట్టేందుకు వెనుకాడని వ్యక్తి. సాయిబాబా ప్రతిరోజు

మధ్యాహ్నం రొట్టె, కూరలే కాదు, ఆమె వద్ద నుండి భక్తితత్వాన్ని నేర్చుకొనేందుకు వయోవృద్ధులు, విద్యాధికులైన రేగే, బూటీ, వామన్‌రావ్ పటేల్‌ను పంపటంలో ఆశ్చర్యం ఏమీ లేదు" అని తెలిపారు.



ఆచార్య ఎక్కిరా భరద్వాజగారు ఆమెను గూర్చి యిలా వ్రాశారు. "సద్గురువును కీర్తించి వారి మహిమను లోకానికి వెల్లడి చేయటం గురుసేవలో ముఖ్యమయిన అంశమని శ్రీ గురుగీత చెప్పినది విశ్వసించి, రాధాకృష్ణమాయి అలానే చేసేది... ఆమె రూపొందించిన శిరిడీ సంస్థానం ఆమె ప్రారంభించిన ఆరతులు, ఉత్సవాలు నేటికీ శిరిడీలోను, దేశమంటాగూడా మనలను సన్మార్గానికి ఆహ్వానిస్తున్నాయి."

సాయినాధుని శరత్‌బాబూజీగారు "She is, no doubt, as Kaka Saheb Dixit described an acharya of loving devotion nay, rather of living devotion!" అని ఆమెను గూర్చి వ్రాశారు. పవని నిర్మల ప్రభావతిగారు "ఒక పోకల దమ్మక్క (భద్రాద్రికి), ఒక వరాహస్వామి (తిరుపతికి), ఒక మల్లమ్మ (శ్రీశైలానికి)...ఇలా ఎందరో దైవాలకు, దైవ అవతారాలకు తొలిసేవలందించి, వారిని ప్రపంచానికి అందించి, తాము మంచి గంధంలోని సువాసనలా, అగ్నిలోని తేజస్సులా పరోక్షంగా తెరమరుగవుతారు. రాధాకృష్ణమాయి అంతే !" అని వ్రాశారు.

"నీ ఆలోచనలు, నీ చేష్టలు నా కొరకే వినియోగింపుము" అని సాయిబాబా స్వయంగా రాధాబాయి దేశముఖ్‌తో చెప్పిన మాటకు రాధాకృష్ణమాయి కాక వేరొక ఉదాహరణ ఎప్పటికయినా మనకు లభిస్తుందా!?!



# ప్రేమామృత సాగరుడు

## శ్రీసాయి పాదానంద రాధాకృష్ణ స్వామీజీ





ఆధ్యాత్మిక సామ్రాజ్యానికి సామ్రాట్ శ్రీసాయిబాబా. సాయిబాబా ఎవరిపై, ఎలా, ఎప్పుడు ప్రేమామృత ధారల్ని వర్షింపచేస్తారో ఎవరికి తెలుసు? సాయిబాబా "నామనుష్యుడు ఎంతదూరమున ఉన్నప్పటికి 1000 క్రోసుల దూరమున ఉన్నప్పటికి, పిచ్చుక కాళ్లకు దారము కట్టి యీడ్చినట్లు, అతనిని శిరిడీకి లాగెదను'' అనేవారు. నానా సాహెబ్ చందోర్కరు, కాకాసాహెబ్ దీక్షిత్, హేమాడ్‌పంత్ మొదలయిన వారిని సాయి తన వద్దకు రప్పించుకున్నారు. సాయిసమాధి అనంతరం కూడా పిచ్చుకలను తనవద్దకు రప్పించుకుంటున్నారు. వారిలో శ్రీబీ.వి.నరసింహస్వామిగారు ఒక్కరు.

### *పిచ్చుక వద్దకే వెళ్లిన సాయి :-*

అది 1942వ సంవత్సరం. సాయిబాబా భక్తి ప్రచారంలో ఒక భాగంగా శ్రీ.బీ.వి నరసింహస్వామిగారు ఉదకమండలం బయలుదేరారు. ఒక హైస్కులలో సాయినాథుని గూర్చి ప్రసంగం ఏర్పాటు చేయబడ్డది.

ఉదక మండలంలోనే వుంటున్న ఒక యువకునకు సాయిబాబా అంటే ఎవరో తెలియదు. ఆ యువకునకు తెల్సినవారు నాయనార్లు, ఆళ్వారు మొదలైన వారే. అతని స్నేహితులే ఉదక మండలంలో శ్రీనరసింహస్వామి గారిని ఆహ్వానించారు. అతని స్నేహితులు, ఆయువకుడిని స్కూలు భవనంలో వుంచి, తాము ఊరునుండి వచ్చే శ్రీనరసింహస్వామి గార్ని తీసుకు రావటానికి వెళ్ళారు.

ఈలోగా శ్రీనరసింహస్వామిగారు వేరొక మార్గం ద్వారా వచ్చారు. అక్కడే వున్న ఆయువకుడు వచ్చినది శ్రీనరసింహస్వామిగారని గుర్తించాడు.

శ్రీనరసింహస్వామిగారు ఎప్పుడూ తన వెంట వుండే సంచినుండి సాయిబాబా ఫోటోను తీసి ఆయువకుడిని సాయిబాబాకు పూజచేయవలసినదని చెప్పారు.

"నేను సూటులో ఉన్నాను. బట్టలు మార్చుకుని పూజ..." అనే వాక్యాన్ని ఆయువకుడు పూర్తిగా పలుకక ముందే శ్రీనరసింహస్వామిగారు "నీ బాహ్యడంబరాలతో సాయిబాబాకు పనిలేదు. ఆయనకు కావలసినది మనస్సు మాత్రమే" అన్నారు. ఆయువకునిచే సాయిబాబాకు పూజచేయించారు. అంటే సాయిబాబాయే స్వయంగా ఫోటో రూపంలో శ్రీనరసింహస్వామిగారి ద్వారా పిచ్చుక వద్దకే వచ్చి, తనపూజ చేయించుకున్నారు. ఆయువపిచ్చుక అదృష్టమే అదృష్టము.

ఆయువకుడే అలనాటి రాధాకృష్ణన్. అతడే శ్రీబీ.వి.నరసింహస్వామి గారి అతిసన్నిహిత శిష్యుడయ్యాడు. అతడే అనంతరం 'సాయి పాదానంద'గా పిలువబడ్డాడు. సాయిబాబా అంకిత శిష్యులలో ఒక్కడై సాయి కీర్తిని ప్రచారం చేశారు.



**ఆదినుండి ఆధ్యాత్మిక పథంలోనే :-**

తమిళనాడుని పొయ్యమని గ్రామంలో శ్రీ పుదిక్కూడి డి.వెంకటరామ అయ్యర్, శ్రీమతి లక్ష్మి అమ్మాళ్ అను దంపతులకు 15-4-1906లో జన్మించిన అయిదవ బిడ్డ డే.రాధాకృష్ణన్. సంపన్నుల గృహంలో జన్మించిన రాధాకృష్ణన్ , ఆదినుండి ఆధ్యాత్మిక పథంలోనే పయనించేవాడు.

ఒకసారి అతడు చెడుమాటను పల్కగా లక్ష్మీ అమ్మాళ్ అతనిని వారించి నాలుక వాణికి నిలయమని తెల్పింది. అప్పటినుండి అతని వాక్కులో పరుషపదంరాలేదు. అతని చిన్న తనంలోనే కులదైవమైన కామాక్షీ దేవి సాక్షాత్కరించి కొంచెం సేపు అతనితో ఆటలాడింది. పూనా సమీపంలో ఒక గుహలో ఆకులు అలములు తింటూ తపస్సుచేయగా 46వ దినమున దత్తాత్రేయ సాక్షాత్కారమయింది. ఈ ప్రపంచంలోనే ఇతరులకు సాయం చేస్తూ జీవించమని దత్తుడు ఆశీర్వదించాడు. తిరువణ్ణామైలో శ్రీరమణమహర్షి "నేనెవరిని?" అనే తత్వజిజ్ఞాస రాధాకృష్ణన్‌ను పరవశింపచేసింది. ఆయన బోధామృతం కోసం అక్కడ రాధాకృష్ణన్ కొంతకాలమున్నాడు. అకడీ శేషాద్రి స్వామిని దర్శించేడు. స్వామి రాధాకృష్ణన్‌కు 3రాళ్లుయిచ్చి వాటిని వండుకు తినమన్నారు. సత్యం, రజస్‌తమోగుణా తీతుడైవుండాలని ఆ సంఘటనపై రమణ భగవానులు వ్యాఖ్యానించారు. ఖేడాంకు చెందిన నారయణమహారాజ్ దత్తమంత్రాన్ని ఉపదేశించారు. రాధాకృష్ణన్‌కు వివాహమైనా కూడా సద్గురు అన్వేషణను వదలలేదు.

ఒకసారి చిదంబరంవద్ద ఉన్న కోలెరూన్‌నదిలో పడబోయే రాధాకృష్ణన్‌ను తలకట్టుతో వున్న ఒక ముదుసలి కాపాడాడు. ఆముదుసలే సాయిబాబా అని రాధాకృష్ణన్ అనంతరం నిర్ణయించుకున్నారు.

1942లో శ్రీబీ.వి.నరసింహస్వామీ రాధాకృష్ణన్‌చే సాయిబాబా పూజచేయించటంతో సద్గురు అన్వేషణకు తెరపడింది.

మద్రాసువెళ్ళి నరసింహస్వామిని తిరిగి కలసుకొన్న రాధాకృష్ణన్‌కు గురుసన్నిధిలోనే పెన్నిధిలభించింది.

### *సాయి రాముడా?*

“పదవ అధ్యాయం చదువు” అనే సాయిబాబా అదేశాన్ని రాధాకృష్ణన్ విన్నాడు. భాగవతంలో పదవ అధ్యాయ మనకున్నాడు కాని శ్రీ నరసింహస్వామి ఆయనను భగవద్గీతలోని పదవ అధ్యాయమైన విభూతి యోగాన్ని పఠించమన్నారు. ఆయన దానిని పఠిస్తుంటే. ఒకరోజున ఆయన ఆకాశం వంక చూడగా ఆకాశం దేవీ దేవతామూర్తులతో నిండిపోయింది. “నాకు కావలసింది నీ నిజరూపం” అని సాయిని ఆయన మళ్లీ మళ్లీ వేడుకున్నారు. ఆకాశంలో రూపాలన్నీ ఒకటి తర్వాత ఒకటి మాయమైపోయి శ్రీరాముడు, ఆంజనేయుడు మాత్రం నిలిచిపోయారు. ఆయనకు సాయి, రాముడు ఒకటేనని అర్థమయింది. ఈ విషయాన్నే శ్రీ నరసింహస్వామికి తెలుపగా “సాయిరాములు ఒకటే నని అర్థమయింది గదా” అన్నారు సంతోషంగా.

సాయిని గూర్చి ప్రచారం చేయడంలో రాధాకృష్ణ స్వామి శ్రీనరసింహస్వామికి ఎంతోతోడ్పడేవారు. ఆల్ ఇండియా సాయిసమాజ్



నిర్వహణలో, పర్యవేక్షణలో ఎంతో కృషి ఆయన చేశారు.

సాయిని గూర్చి ఇంకా విస్తృతప్రచారం కోసం రాధాకృష్ణన్‌ను బెంగుళూరుకు పంపారు శ్రీనరసింహస్వామి. ఆ పనికోసం ఆయన బెంగుళూరులోనే స్థిరపడ్డారు. శ్రీనరసింహస్వామి రాధాకృష్ణనకు “సాయిపాదానంద” అనే బిరుదును అనుగ్రహించారు.

సాయిపాదనంద స్వామీజీ బెంగుళూరులో సాయి ఆధ్యాత్మిక కేంద్ర వ్యవస్థాపకునిగా ఎంతో సేవజేశారు. శ్రీస్వామి నిరంతర ప్రేమామృతము నింపి వెలిగించిన భక్తి దీపమై మహాతేజస్సుగా వర్ధిల్లినది. ఈ విషయంలో సర్వశ్రీడి.కృష్ణమూర్తి, భాయ్‌పటేల్, జీ.నారాయణరావు, బి.యస్.కృష్ణమూర్తి, యన్.బాలు మొదలైన వారి పాత్రచిర స్మరణీయము. అక్కడ ప్రతిదినము పూజ, విష్ణుసహస్రనామ పారాయణ, భజన, గీతాపారాయణ జరుగుతాయి. గురుపూర్ణిమ మహాసమాధి వంటి పర్వదినములలో శ్రీ స్వామీ ఉపవసించి మద్రాసులో కారక్రమములైన తర్వాత బెంగుళూరుకు కారులోగాని విమానంలోగాని వెళ్ళి అక్కడ కారక్రమాలు నిర్వర్తించేవారు.

1954లో స్థాపించబడిన శ్రీసాయిస్పిరిచువల్ సెంటర్ స్వామీజీ అకుంఠిత దీక్షవలన సాయి సేవలో ప్రపంచంలోనే ఒక విశిష్టస్థానాన్ని ఆక్రమించుకున్నది.

### *సాయి చల్లనినీడలో :-*

సాయిబాబా స్వామీజీ విషయమై ఎంతో శ్రద్దను ప్రేమను చూపించిన అనేక సంఘటనలు కలవు.స్వామీజీ శిర్డి వెళ్ళిన ఒక సందర్భములో

తమయింటికి భోజనమునకు రావలెనని ఒక భక్తకుటుంబం ఆయనను ఆహ్వానించింది. ఆహరములో కారము, ఘాటు మితిమీరి యుండునన్న భయముతో ఆయన అంగీకరించుటకు ఆలస్యము చేశారు మరునాడు స్వామి తనకు సమర్పింపబడిన భోజనమును చూచి ఆశ్చర్యపడ్డాడు. సాయిబాబా గతరాత్రి ఆ భక్తునికి స్వప్నంలో కన్పించి ఏమేమి ఎలా వండి వడ్డించాలో పెరుగుతో సహాతెలిపారు. స్వామీజీ భోజనం ఏర్పాటు చేయటంలోను సాయి పాత్ర వున్నది.

మరోకసారి షిర్డీలోనే మూడు అంతస్తులభవనంలో నుండి దొర్లి పడ్డ స్వామీజీకి చిన్న దెబ్బ కూడా తగలకపోవటం సాయి కరుణకు నిదర్శనమే.

అటువంటి సాయి రక్షణలో స్వామీజీకి ఆదర్శవ్యక్తిత్వం అలవడ్డది. ఆయన ప్రేమకు అవధులు లేనట్టే తనను చేరవచ్చు వ్యక్తులే లేదా భక్తులలో భేదమును ఆయన చూపడు. స్వామీజీ పెద్ద, చిన్న, ధనవంతుడు, దరిద్రుడు, స్వమతము, పరమతము, విశ్వాసి, అవిశ్వాసి మొదలైనా తేడాలు లేకుండా లౌకిక కష్టములను తీర్చుకొనటానికి వచ్చిన వారిని, ఆధ్యాత్మిక పథంలో సాగువారిని ఒకే విధముగా దగ్గరకు చేర్చుకొనెడివాడు.

సర్వజీవులను సాయి స్వరూపాలుగా ఆదరించే స్వామీజీకి తమంటతామే సిద్ధులు, మహిమలు వచ్చి చేరటంలో ఆశ్చర్యమే ముంది? సాయినాధునివలె స్వామీజీ ఏమహిమను తన కొరకు వాడుకోలేదు. దీన, ఆర్త భక్తులకే వాటినివుపయోగించేవారు. అంతేకాదు వాటిని బహిర్గతం చేయటానికి స్వామీజీ అంగీకరించేవారు కాదు.



### *అంకిత శిష్యుడు కావటం ఎలా?*

సాయిబాబాకు అంకిత శిష్యుడు కావటం ఎలా? అనే సమస్య సాయి భక్తులకు కలుగుతూ ఉండటం సహజమే.

స్వామీజీ దృష్టిలో నమ్మకాన్ని పోగొట్టుకునే విధంగా భక్తుడు ప్రవర్తించరాదు. దుష్టులతోను, కుతంత్రవాదులతోను పొత్తు పెట్టుకోరాదు. సాయి అంటే రాముడంటే నమ్మకంలేని వారితో, వారు ఎట్టి మేధావులైనా సరే తిరుగకూడదు. ఆది నుండి అంతమువరకు సంశయిస్తూ వుండేవారితో కలసి మెలసి వుండరాదు. దీనికి భిన్నంగా సాయిపై నమ్మకమున్న వారితో, సత్పురుషులతో సాధువులతో యోగులతో కలిసిమెలసి తిరగాలి. వీలైనంతవరకు పూజలకు, భజనలకు, ప్రవచనాలకు వీలనయినన్ని సార్లు వెళ్ళాలి. అంటే సత్సంగం వుండాలి అని స్వామీజీ తెలిపారు. స్వామీజీ మాటలన్ని , నోటి మాటలు కావు. ప్రసంగంకోసం పలికినవి కావు.

### *సాయికి విముఖుడు సముఖుడైన సంఘటన :-*

సాయిబాబా అంటే నమ్మకంలేని ఒక వ్యక్తి స్వామీజీని పూనాలో కలిశాడు. సాయిబాబా వున్నట్లు దాఖాలా చూపించమని స్వామీజీతో వాదులాటలో దిగాడు. అక్కడ అందరూ చూస్తుండగా పైనుండి ఒక తేలు క్రింద పడి చచ్చిపోయింది. స్వామీజీ దానివంకతదేకంగా చూశారు. వెంటనే దానికి జీవం వచ్చింది. అది స్వామీజీ భుజాలపై ప్రాకి, శిరస్సుపై కొద్ది క్షణాలు వున్నది. అది వెంటనే స్వామి శిరస్సునుండి దిగి, చరచరాప్రాకి ఎటో వెళ్ళిపోయింది. ఇదంతా చూస్తున్న ఆ అపనమ్మకపు వ్యక్తి నిర్ఘాంతపోయాడు.

స్వామీజీకి సాష్టాంగ పడ్డాడు. తన తప్పును ఒప్పుకున్నాడు. సాయిబాబా తన మహత్తును, ఉనికిని తెల్పటానికి ఎప్పుడూ సిద్ధంగానే వుంటారు.

ఎటొచ్చి ఏ స్వార్థములేని సాయిపాదనంద వంటి అంకిత భక్తులకే ఆ అవకాశం లభిస్తుంది.

**దృఢనమ్మకం పెట్టుకో** :-

ఒకసారి శ్రీడీ.వి.కృష్ణమూర్తి అనే ఒక శిష్యుడు స్వామీజీతో రైలు ప్రయాణం చేసాడు ఆ ప్రయాణంలో శ్రీ కృష్ణమూర్తి ఒక స్టేషన్‌లో రైలు దిగాడు. అతడు తిరిగి తన పెట్టెవద్దకు వచ్చే లోపు రైలు వేగంపుంజుకుని కదిలిపోతోంది. అతడు దొరికిన రైలు పెట్టె హ్యాండిల్ పట్టుకున్నాడు. ఆకంపార్టుమెంటు తలుపులోన వేసివున్నది. బయట విపరీతమైన చలిగాలి వీస్తోంది. రైలు హ్యాండిలుపై పట్టు జారిపోతోంది. అతడు "బాబా!నాకుటుంబం ముఖం చూసైన నన్నుకాపాడు తండ్రీ" అని సాయిని తలచాడు. ఆపెట్టె తలుపులు తెరచుకున్నాయి. పెట్టెలో వచ్చిపడ్డాడు ఆయన.

ఆయన ఈ విషయాన్ని స్వామీజీకి చెప్పాడు. స్వామీజీ "నీ కుటుంబంకోసం రక్షించుమని సాయిని ఎందుకు ప్రార్థించావు.నీ కుటుంబాన్ని కాపాడాలని సాయికి తెలియదా? నీకు సాయిపై పరిపూర్ణ విశ్వాసం రాలేదు. అందుకనే తలుపు కొద్దిగా ఆలస్యంగా తెరువబడ్డది" అన్నారు ఆయనతో. సాయికి అన్నీ తెలుసు సాయి మనవద్దనుండి కోరేది దృఢవిశ్వాసమే అని సాయిపాదనంద ఈ సంఘటన ద్వారా మనకు తెలియచేశారు.



# షిరిడీలో పండుగలు

*సేకరణ:- కె.ఆర్, విజయకుమార్,*

*శ్రీసాయిదర్శన్ ప్రచార ప్రతినిధి, మదనపల్లె-517325.*



జైసాయిరాం

మన సనాతన ధర్మంలోని విశేషం ఏమిటంటే ప్రతి పండుగలో ఒక పరమార్థం ఉండును. మన కన్నా మన పూర్వీకులు ఆధ్యాత్మికంగా, మానసికంగా కొన్నివేల రెట్లు గొప్పవారు. ప్రతి పండుగకు అందరిని కలుపుతూ సామూహిక భావనను పెంచుతూ, అదే సమయంలో దైవంపై మనస్సు నిలుపునట్లు చేయుటయే పండుగలోని అంతరార్థం.

బాబా ప్రతి పండుగను అంగీకరించెను. బాబా ఒక్కొక్క పండుగకు ఒక్కొక్క బోధను చేసెను. శ్రీరామనవమి నాడు అన్నిమతములవారు కలిసిమెలసి ఉండాలని బోధించెను. విరివిగా అన్నదానమును చేయించెను. దీపావళి పండుగనాడు బాబా చేసిన త్యాగం గుర్తుకురావాలి. దీపావళిపండుగ ముందు రోజు ధనత్రయోదశి నాడు ధుని దగ్గర కూర్చొని ఉన్న బాబా హఠాత్తుగా ధునిలో చేయి పెట్టెను. ఆయన చేయి కాలినది. దూరదేశాన ఉన్న కమ్మరి బిడ్డ యొక్క కర్మను బాబా స్వీకరించాడు. తాను మహాసమాధి చెందే వరకు

ఆ బాధను అనుభవించాడు. "నాచేయి కాలితే కాలినది కాని బిడ్డ రక్షించబడెననే విషయం నాకు చాలా అనందాన్ని కలిగించింది" అన్న బాబా వాక్కులు భగవంతుని యొక్క త్యాగాన్ని తెలియచేస్తున్నాయి.

మకరసంక్రాంతి అంటే మేఘుడు గుర్తుకు రావాలి. ఈరోజు మేఘశ్యాముడు బాబాకు గంగాస్నానం చేయించిన రోజు. సంక్రాంతి పండుగ ముందురోజు భోగి పండుగ. ఈ రోజు ఇంటిముందు పాతబడిన వస్తువులను భోగిమంటలలో వేసి కాలుస్తారు. అలాగే మన జీవితం నందు పాడుబడినవి, బూజుపట్టిన చెడుగుణాలను కాల్చివేయాలి. జ్ఞానాగ్ని యందు జన్మజన్మల అజ్ఞానాన్ని దహించి మంచిని వెలికితీయాలి. బాబా అవతార రహస్యం ఇదే. బాబా నీటితో దీపాలను వెలిగించుటలో అంతరార్థం ఇదే. దీపం జ్ఞానానికి సంకేతము. ఈ మాయ నుండి కాపాడి మనలో జ్ఞానజ్యోతిని వెలిగించుటయే బాబాలక్ష్యము. నీటి యొక్క సహజధర్మం అగ్నిని ఆర్పివేయుట. నీరు మాయకు సంకేతము. ఈ మాయ నుండి కాపాడి మనలో జ్ఞాన జ్యోతిని వెలిగించుటయే బాబా లక్ష్యము. నీటి యొక్క సహజధర్మాన్ని మార్చిన బాబా మనలో కూడా సహజంగా ఉన్న అజ్ఞానాన్ని తొలగించివేయును. పంచభూతాల సహజధర్మాలను భగవంతుడు మాత్రమే మార్చగలడు. కనుక బాబాయే భగవంతుడు. వేపచెట్టు యొక్క సహజధర్మము చేదు. అటువంటి వేపచెట్టు ఆకులు కూడా బాబా కూర్చున్నవైపు తియ్యగా మారినవి. వంశపారంపర్యంగా వచ్చు దుర్మార్గపు స్వభావాన్ని కూడా బాబా మార్చగలడు. మహాత్ములు ప్రత్యక్షంగా బోధించిన దానికన్నా, పరోక్షంగా ఆచరించి చూపినవి ఎంతో నేర్పును. గురువును విశ్వసించినట్లైతే ఆయనే బోధించి చక్కదిద్దును. కానీ గురువు మీద విశ్వాసం



ఉండాలి. అటువంటి విశ్వాసం ఉన్నప్పుడు పిల్లి తనపిల్లలను ఎంతో జాగ్రత్తగా ఒకచోట నుండి మరియొక్క చోటుకి నోటితో పట్టుకొని తీసుకొని వెళ్ళి రక్షించినట్లుగా బాబా మనలను కాపాడును. భాధ్యత పూర్తిగా తల్లివంటి బాబాదే. దీనినే మార్జాల కిశోర న్యాయం అంటారు.

సేవకుడిగా ఉండాలంటే ఆంజనేయస్వామి లాగా దాస్యభక్తి కలిగి ఉండాలి. సీతమ్మవారు నుదుట సింధూరం పెట్టుకొంటే ఆంజనేయస్వామి ఎందుకు తల్లి సింధూరం ధరించారు అని అడుగగా సీతమ్మ వారు ఈ విధంగా చెప్పెను. సింధూరం ధరిస్తే సౌభాగ్యం నిలబడి శ్రీరామచంద్రుడు ఎల్లప్పుడు క్షేమముగా ఉండును అని చెప్పెను. వెంటనే ఆంజనేయస్వామి ఒళ్ళంతా సింధూరాన్ని పూసుకొని శ్రీరాముని వద్దకు రాగా, శ్రీరాముడు సింధూరం ఎందుకు ధరించావు అని ప్రశ్నించెను? కేవలం సీతమ్మవారు నుదటి మీద పెట్టుకొంటేనే మీరు క్షేమంగా ఉంటారని చెప్పెను. అందుకే నేను దీనిని ఒళ్ళంతా పూసుకున్నాను అని చెప్పగా రాముడు సంతోషంతో ఆంజనేయస్వామిని కౌగిలించుకొనెను.

మేఘశ్యాముడు, దీక్షిత్, నూల్కర్ వంటి కొద్దిమందిని మాత్రమే బాబా భక్తులుగా అంగీకరించెను. మేఘశ్యాముడు శరీరం వదిలిపెట్టినపుడు బాబా ఎందుకు దుఃఖించెను అంటే మేఘశ్యాముడు బ్రహ్మచారి. బంధువులు ఎవ్వరూ లేని అనాథ. ఒకనాడు బాబాతో బాబా నాకు ఎవ్వరూ లేరు నేను చనిపోయినా ఏడ్చేవారు లేరు అని ఏడ్వగా అప్పుడు బాబా ఎందుకు నీవు ఏడుస్తావు? నేను లేనా? అని చెప్పగా మేఘుడు సంతోషపడెను. మేఘుడు శరీరం వదిలిపెట్టిన

తర్వాత బాబా తన సొంత దబ్బుతో కర్మకాండలను జరిపించెను. మేఘునికి ఉన్న ఒకే ఒక్క యోగ్యత ఏమిటంటే అతడు అమాయక భక్తుడు, కల్మషం లేని భక్తిని కలిగి ఉన్నవాడు.

మొదటసారి శిరిడీకి వచ్చినపుడు మేఘుని మనస్సులో తాను బ్రాహ్మణుడనీ, బాబా మహమ్మదీయుడు అనే భావన ఉన్నప్పుడు బాబా ఆయనను మసీదు నుండి తరిమివేసెను. తిరిగి ఒకటిన్నర సంవత్సరము మానసిక ఆవేదనతో బాబాను ప్రార్థించెను. గమనించవలసిన విషయం ఏమిటంటే బాబా మేఘునికి ఏమీ బోధ చేయలేదు. ఎందుకంటే గురువు ఎప్పుడూ ప్రత్యేకంగా తలమీద చేయిపెట్టి ఆశీర్వదించవలసిన పనిలేదు. మనసులో సంకల్పం కలిగితే చాలు. దూరమున ఉన్ననూ బాబా మనల్ని ఆశీర్వదించును. మానసికంగా మార్పును కలుగచేయుచూ మౌనంగా సహాయం చేయును. మేఘునికి ఒక్కరోజు బాబాను దర్శించుకొననిచో ఏమీ తోచునది కాదు. బాబాను సాక్షాత్తు శివస్వరూపముగా భావించేవాడు. ప్రతి నిత్యం 8 క్రోసుల దూరం నడిచి గోదావరి జలమును తెచ్చేవాడు. మకరసంక్రాంతినాడు బాబాను అభిషేకించవలెనను కొరికను బాబాకు చెప్పగా బాబా మొదట ఒప్పుకోలేదు. కానీ మేఘుడు ప్రేమకు లొంగి కేవలం శిరస్సుమీదనే అభిషేకించమని చెప్పెను. కానీ ఆశ్చర్యంగా బాబా శరీరం అంతా ఏ మాత్రం తడవలేదు. గంగను తలమీద ధరించినవాడు శివుడు, మేఘుడు బాబాను శివునిగా భావించినవాడు కనుక ఆ రూపంలో నేనే శివుణ్ణి అను నిదర్శనాన్ని బాబా మేఘునికి ఇచ్చెను.



ఒకరోజు మేఘుడు కళ్ళుమూసుకొని ధ్యానం చేయుచుండగా కలలో బాబా కనిపించి, అక్షతలు చల్లి “మేఘా త్రిశూలమును గీయము అని చెప్పెను. కళ్ళు తెరచి చూడగా అక్షతలు పడిఉన్నవి. అక్షతలు అనేవి బాబా ఆశీర్వచనానికి గుర్తు. దీర్ఘకాలము బాబాను సేవించే భాగ్యాన్ని మేఘునికి బాబా ప్రసాదించెను. త్రిశూలం గీయమని చెప్పుట ద్వారా మేఘుడ్ని మూడు గుణాలకు (తామసిక, రాజసిక, సాత్విక) అతీతముగా తీసుకొని పోతాను, మోక్షమును ప్రసాదించెదనని బాబా అభయమిచ్చెను. కనుక భక్తి యందు నిర్భయత్వం, నిష్కల్మషం ఎంతో అవసరము. దీనితోపాటు సేవ ఉన్నటైతే బాబా మనలను అనుగ్రహించును. మేఘుడు త్రికరణ శుద్ధిగా బాబాకు సర్వస్యశరణాగతి చేసెను. సర్వస్యశరణాగతి అనగా తనువు (శరీరం), మనస్సు, ధనములను బాబాకు అర్పించుట. మకరసంక్రాంతి నాడు బలిచక్రవర్తి యొక్క ఆత్మార్పణను మనము గుర్తుకు తెచ్చుకోవాలి. భగవంతుడు అడిగిన 3 అడుగులు 3 శరీరాలకు సంకేతము. మనలో ఉన్న స్థూలశరీరం, సూక్ష్మశరీరం, కారణశరీరాలు ఈ 3 అడుగులకు సంకేతం. ఈ మూడు శరీరాలను సమర్పించినపుడు ఆత్మ స్వరూపం పరమాత్మ స్వరూపంతో కలుపబడుతుంది. బలిచక్రవర్తి ఆత్మార్పణకు హరియే ఆయనకు కాపలాగా వచ్చెను. అందుకే మహాత్ములు ఏది అడిగినా వెంటనే సమర్పించాలి. అపుడే గురువు అనుగ్రహం కలుగుతుంది.

(శ్రీ శిరిడి సాయి సత్సంగమందిరము (సర్వధర్మ నిలయం) శ్రీసాయినగర్ (జవహర్ నగర్ కాలనీ) మార్కాపురంలో సత్సంగ సభ్యులకు పంచిన సంచిక)

ఓం శ్రీసాయినాథాయ నమః

సాయినామసప్తాహము

# శ్రీసాయి సత్యవ్రతము

ఎస్.వి.రమణ, మదనపల్లి



*సాయి బంధువులారా!*

చిత్తూరు జిల్లా మదనపల్లి శ్రీసాయి మయూరి కళ్యాణ మంటపములో 01-03-2008 నుండి 02-03-2008 ఉ॥9.45 గంటల వరకు "ఓం సాయి శ్రీసాయి జయ జయ సాయి" అను ద్వాదశాక్షరి మహామంత్ర సప్తహము జరిగినది. తదుపరి 10.15 నుండి 12.15 వరకు 1909వ సం॥లో భీమాజీ పాటిలు ప్రారంభించిన సాయి సత్యవ్రతము జరిగినది.

పై కార్యక్రమములు శ్రీసాయిదర్శన్ రథసారథి, పూజ్య గురుదేవులు శ్రీరావూజీగారి నేతృత్వంలో జరగడం అందరి అదృష్టము. ముఖ్య అతిథులుగా ఆలిండియా సాయి నామతత్వ ప్రచారకులు శ్రీడి.శంకరయ్యగారు హైదరాబాదు, శ్రీహరనాథ్‌గారు నెల్లూరు, శ్రీసాంబమూర్తిగారు కదిరి ఒక సారిగా ఇంతమంది ప్రముఖ సాయి భక్తులు రావడం విశేషం.

మదనపల్లి ఆధ్యాత్మిక చరిత్రలోనే ప్రప్రదంగా ఇంతటి మహాకార్యాన్ని జరిపించే భాగ్యము శ్రీమతి శ్రీదేవి, శ్రీభాస్కరేంద్రరావుగార్లకు లభించడం సంతోష దాయకము. సాయి నామ సంకీర్తన. మదనపల్లి ద్వారకామాయి



భజన సంఘము, పుంగనూరు నుండి వచ్చిన సాయి భక్తులు అత్యంత ఉత్సాహంతో కోలాట పండరి భజన పక్కీలో నిర్వహించినారు. సాయి సత్యవ్రతము స్థానిక సాయి సేవకులు శ్రీరాజేష్‌స్వామిగారు, శ్రీశివకుమార్ స్వామివార్లు నిర్వహించినారు.

ఇంతటి మహోన్నత కార్యక్రమానికి మనపూజ్యగురుదేవులు, పితృసమానులు శ్రీరావూజీగారి అమృతహస్తాలతో టెంకాయ కొట్టడంజరిగింది "పిలిస్తేపలుకుతా తలిస్తే దర్శనమిస్తా" అన్న బాబా వాక్కులకు సంకేతంగా టెంకాయలోనే బాబా వారుతనవునికిని చాటుకొన్నారు. ఇది భక్తులందరిని సంతోషములో ముంచెత్తినది.

"సాయియే సర్వమయం జగత్" అన్న నానుడి ప్రకారం సాయి సర్వ అంతర్యామిగా అందరిలో వుండి, అందరితో వుండి, అన్నిటిలో వుండి తన కార్యాన్ని తాను జయ ప్రదం చేసుకొన్నారు. ఇంతటి మహాయజ్ఞానికి విచ్చేసిన స్థానిక సాయి భక్తులందరికి శ్రీమతి శ్రీదేవి దంపతులు ధన్యవాదములు తెలియజేసినారు. ముఖ్య అతిథులు శ్రీరావూజీగార్కి, శ్రీడి.శంకరయ్యగార్కి, శ్రీహరనాథ్‌గార్కి కార్యనిర్వాహకులు శ్రీదేవి దంపతులు శాలువలతో సత్కరించి ఆశీస్సులు పొందినారు. "శ్రీద్వారకామాయి భజన సంఘ"అధినేతమాతృ శ్రీ:శ్రీమతి మనోరమగార్కి శ్రీ రావూజీగారు శాలువ కప్పి ఆశీర్యదించినారు. ఈమహాయజ్ఞములో ఆదినుండి అంత్యమువరకు విస్తృతసేవలందించిన శ్రీద్వారకామాయి భజన సంఘమునకు. తదితర సాయి భక్తులందరికి శ్రీ సాయి మయూరి యాజమాన్యమువారు ధన్య వాదములు తెలియజేసినారు.

ఇట్లు సాయి తత్వప్రచారసేవలో

సాయిపాదరేణవు.

# శ్రీశ్రీశ్రీ గణేశనాథ్ మహారాజ్ సాయిబాబా గూర్చి చేసిన ప్రసంగం

(గత సంచిక తరువాత భాగం)



ధృవుడు చిన్న బాలుడు. తండ్రి ఒడిలో కూర్చోవాలని మొండి పట్టు పట్టాడు. సవతి తల్లి అతనితో, మీతండ్రి ఒడిలో కూర్చోవాలంటే నీవు వేయి సంవత్సరాలు తపస్సు చేయాలి ఆ తపస్సులో నీవు సఫలీ కృతుడ వైతే వరాన్ని పొందుతావు. అప్పుడు నీవు మీ నాన్న ఒడిలో కూర్చుంటావు అని చెప్పింది. పరమ పిత ఒడిలో కూర్చోవటానికి తపస్సు చేయాలంటే తప్పకుండా చేస్తాను అని తన తల్లితో నేను తపస్సు చేయటానికి అరణ్యానికి వెళ్లాలి అని చెప్పగా ఆమె నీవు తప్పకుండ వేళ్ళు కాని ఇలా కాదు. ముందుగా సవతి తల్లికి నమస్కారం చేయి ఆమె నుండి మీ తండ్రి నుండి ఆశీర్వాదాలు తీసుకో, వారి ఆశీర్వాదాలతో నీ తపస్సు ఫలిస్తుంది. ఇలాగే వెళ్ళిపోతే నీ మనసులో ఈర్ష్యా అసూయలుంటాయి. సవతి తల్లి నన్ను తండ్రి ఒడిపై కూర్చనివ్వలేదని ఆమెపై మనసులో కోపం ఉంటుంది. దానితోనే నీమనసు స్థిరంగా ఉండదు పరమాత్మయందు భక్తి భావం కలుగదు అని చెప్పింది. ధృవుడు అలాగే తల్లి తండ్రుల ఆశీర్వాదాలను పొందాడు అప్పుడు అతనికి నారదుని దర్శనం అయింది. నారదుని ఆశీర్వాదంతో అతని తపస్సు ఫలించింది. తండ్రి ఒడిలో కూర్చోవాలన్న అతని కోరిక తొలగిపోయింది. త్రిలోకాలకు జనకుడైన మహారాజు అయిన సాక్షాత్తు పరమపిత పరమాత్మ (దర్శనం) (సాక్షాత్కారమయింది) దర్శనమై తన ఒడిలో కూర్చోపెట్టుకున్నాడు.



మీకు బాబా ఒడిలోనో లేక వారి చరణాలవద్దనో కూర్చోవాలని ఉంటే ఇలాగే చేయాలి అయిదు ఆశీర్వాదాలు ఎప్పుడు ఉంటే మనం బాబా వద్దకు చేరుకోగలం. ఈ అయిదు ఆశీర్వాదాలు ప్రపంచంలో మనకు చాలా అవసరం, ఈ అయిదు ఆశీర్వాదాలతో మన అహంకారం నశించిపోతుంది. ఒకరు తల్లి ఒకరు తండ్రి. ఈనాటి పుత్రాండ రేపు తండ్రి కావచ్చు ప్రపంచమంలో తల్లి అని తండ్రి అని సంబోధింపబడుతుంది. జగత్తునంతా సృష్టించింది పరమాత్మ ఆపరమాత్మను తెలుసు కోవటానికి, అన్నిచోట్లా సాయిని అందరిలోనూ సాయిని తప్పక చూడాలి గోపికలు శ్రీకృష్ణుని ప్రతి చోటా మీకు బాబా బాబాయే కనిపించాలి. మీ అందరి నోటా సాయిరాం సాయిరాం అన్నమాటే ఉండాలి. భక్తి అవసరం. నది ఎటు వైపు ప్రవహిస్తోందని తెలుసుకోనవసరం లేదు, నదీ జలాలలో దాహం తీర్చుకోనవసరం లేదు. సముద్రంలో కలసి సముద్రమై పోనవసరం లేదు సముద్రమై ఎంచేయాలి? అహం బ్రహ్మాస్మి అనుకుని సముద్రమై పోవటం ఎందుకు? సముద్రమై ఏం చేయాలి? గొప్పగొప్ప పదవులను పొంది ఏం చేస్తావు? ఉప్పునీరు ఎవరి దాహాన్ని తీర్చదు. అందువల్ల చిన్న చిన్న ఉపనదులు వాగులవండి ఎలా అయినా చిన్న చిన్న లేదా గొప్ప భక్తులై అందరి దాహాన్ని తీర్చండి. నేను బాబా భక్తుడనవాలి అని అనుకోవాలి సముద్రమైతే నేను మీదప్పికను తీర్చలేను నది నదులే మీదప్పికను తీర్చగలను. బాబా దాసగణంతో నేను అహం బ్రహ్మాస్మిం అంటే నేను పరమాత్మను కాను. నేను సముద్రునైపోతే మీ దప్పికను ఎలా తీర్చగలను? నేను ఉపనదిని. నాలో నిండుగా ఉన్న

అమృతాన్ని పానం చేయండి అని అన్నారు దాసగణు ఈశావాస్య ఉపనిషత్తు (భాష్యం) వ్రాశాడు.

అతనికి జ్ఞాన వైరాగ్యాలు ఉన్నాయి. కాని భక్తి అవసరం. ఈ ప్రపంచంలో అందరూ జ్ఞానులే ఎవరూ అజ్ఞానులు కారు. మనం కథలూ ప్రవచనాలు వింటాం. ప్రవచనాలు చెప్పటంరాదు కాని బాబా చరిత్రను గానం చేయటం కొంచెం వచ్చు. ఈ ప్రపంచంలో చాలా మంది కథలు ప్రవచనాలు వినటానికి వస్తారు. ప్రపంచంలో మూడు రకాల మనుషులుంటారు. ఒకరు తైలబుద్ధి కలవారు, రెండవ తెగ చర్మబుద్ధి, మూడవ తెగ పాషాణ బుద్ధిగల వారు. తైలబుద్ధి: నీటిలో రెండు చుక్కలు నూనెను వేస్తే ఆనూనె నీరంతటా వ్యాపిస్తుంది. అట్లే బాబా యందు భక్తిశ్రద్ధలున్నవ్యక్తి సాయిరాం అని అంటే అతని అంతఃకరణ మంతా సాయి మయమైజీవుడన్న తన స్వరూపాన్ని మరచిపోతాడు, ప్రపంచంలో నాద బ్రహ్మ శబ్దబ్రహ్మ అంటే పరమాత్మ ఉన్నచోట భక్తి ఆవేశంలో తన్మయులై తాము జీవులమని మరచిపోతారు. అక్కడ పరమాత్మ తనంతటతాను ప్రకటమౌతాడు.

ఇక చర్మబుద్ధి-ఒక వ్యక్తి (చర్మబుద్ధి గలవాడు) బాధపడుతుంటే డాక్టరు ఇంజక్షను ఇస్తాడు. అప్పుడు శరీరం యొక్క చర్మంపైన సూదిమొన గ్రుచ్చుకుని రంధ్రం పడుతుంది. అది వెంటనే మూసుకుని పోతుంది. అట్లే చర్మబుద్ధి గల వ్యక్తి హరికథలు ప్రవచనాలు ఉపన్యాసాలు విన్నంతవరకే ఆతరువాత మళ్లీ తన మొదటి స్థితికే వస్తాడు. పాషాణబుద్ధి రాతిబుద్ధి-రాతిలో చిన్న రంధ్రం చేస్తే ఎంత చేస్తే అంతే ఉంటుంది. రెండడుగులు చేస్తే నాలుగు



అడుగులు అవదు. రంధ్రం పెద్దదీకాదు చిన్నదీకాదు. ప్రపంచంలో ఇలాంటి వ్యక్తులు ఉన్నారు. ఎంతగా బోధించినా వారిని బాబా చేరువకు తీసుకుని వెళ్ళాలని ఎంత ప్రయత్నించినా ఏం ప్రయోజనముండదు. అందువల్ల రాతిబుద్ధిని చర్మబుద్ధిని వదిలి తైలబుద్ధిని అలవరచుకోవాలి. తైలబుద్ధిలోనే మనకు పరమాత్మ ప్రాప్తి. తైలబుద్ధి జీవితాన్ని ఉద్ధరిస్తుంది. పాములకు చెవులుండవు ఎంతగానం వినిపించినా వానికి వినిపించదు. గాడిద ఎదుట ఎంతగా అరచినా లాభం లేదు అది తన యాజమాని మాటేవింటుంది. ఏనుగు ఎప్పుడూ తన చెవులను కదలిస్తూ ఉంటుంది. చెవులకు చీమ దోమ పురుగులు వగైరా దూరిపోకుండా మన చెవులలో ఎప్పుడూ బాబా పాట భక్తి జ్ఞానవైరాగ్యాల గుడి చిన్న మాటలే వాడాలి. చెడు మాటలు వాడకుండా ఎల్లప్పుడూ సావధానంగా ఉండాలి. ఏనుగు వలే జాగ్రత్తపడాలి.

ఈ ప్రపంచంలో నీటిలో నూనె వ్యాపించినట్లు బాబా యందు భక్తి, బాబా నామామృతం సృష్టి అంతటా వ్యాపింపచేయాలి. వీరు హిందువులు, వీరు ముసల్మానులు, వీరు క్రిష్టియన్లు, వీరు బ్రాహ్మణులు, వీరు చండాలురు అని మనం మరచిపోవాలి సృష్టిఅంతా పరమాత్మదే కదా మనం వారినే స్మరించాలి. మనమిలా చేస్తే ఈ ప్రపంచం రామరాజ్యమైపోతుంది. రామరాజ్యంలో అందరికీ గౌరవం మానత్వం సమబుద్ధి ఉండేవి.

బాబా వద్ద శ్యామా ఉండేవాడు. శ్యామా ప్రతి వ్యక్తిని బాబా కంటే ముందుగా కలిసేవాడు, శ్యామాకు సమబుద్ధి ఉండేది. సమబుద్ధిలో అందరినీ

సమానంగా చూస్తేమీకు బాబా లభిస్తారు. బాబా ఈశావాస్యోపనిషత్తు ఉపదేశానికి ముందు దాసగణుకు ఈశావాస్యోఉపనిషత్తు అర్థం కాకావద్ద నౌకరీ చేసే పని పిల్ల తెలియచేస్తుంది. నన్నడగట మెందుకు అని అన్నారు. ఉద్ధవుడు (కృష్ణ)పరమాత్మను బ్రహ్మరూపంగా, శ్రీహరి రూపంగా చూచేవాడు. అతనికి భక్తి జాగృతం కాలేదు. అందుకని (హరి)అతనిని గోపికలవద్దకు పంపారు. అదే విధంగా బాబా కాకావద్ద ఉన్న పని పిల్ల వద్దకు పంపారు. ఆ పని పిల్ల ఎవరు? బాబా యొక్క గోపి, ఈ అజ్ఞానురాలికి ఎంతెలియదు. బాబాని బాబానే నాతల్లి తండ్రులు అని ఆమె తలచి, తింటున్నా త్రాగుతున్నా చిమ్ముతున్న గిన్నెలు తోముతున్నా సచ్చిదానంద సద్గురు సాయి నాథ మహారాజుకు జై ఆమెకు అంతే తెలుసు ఇంకేం తెలిదు. ఆమె మనసులో సాయిసాయి అన్న అఖండ సాయినామం ఉండేది. ఆమె తన మనసును బాబాకు అర్పణ చేసింది. మనం కూడా ఇలాగే మన మనసులను బాబాకు అర్పణ చేస్తే ఇకమన దగ్గర ఏముంటుంది? ఏదీ ఉండదు. బాబా కాకా వద్ద పని చేసే పిల్ల వద్దకు వెళ్లు అని చెప్పారు. దాసగణు ఆమె వద్దకు వెళ్లి ఆమెను చూచాడు. ఉద్దవుడు గోపికల వద్దకు వెళ్లి వారిని చూచాడు. వారి పరిస్థితిని వారి భక్తి శ్రద్దలను చూచాడు. వారు తమ శరీరాలను మనసులను హరికి అర్పణం చేశారు. వారి వద్ద ఏమీలేదు.

దాసగణు అంటే అర్థం? పది ఇంద్రియాలు అయిదు కర్మేంద్రియాలు అయిదు జ్ఞానేంద్రియాలు, రెండు పంచజ్ఞానేంద్రియాలతో జ్ఞానం ప్రవేశింప బడుతుంది. పంచకర్మేంద్రియాలతో కర్మచేయ బడుతుంది. మనసు మనసుతో



బుద్దితో చిత్తంతో ఇంద్రియాలతో కర్మ జరుగుతుంది. మీరు దాసగణు అవుతే మీ ఇంద్రియాలను పరమాత్మకే అర్పిస్తే మీరు యోగులౌతారు. ఆసనాలు ప్రాణాయామం, హఠయోగం ఎన్నెన్నో చేస్తారు. ఎంతో కష్టపడతారు అయినా పరమాత్మ దొరుకుతాడో లేడో తెలియదు. దొరకటం చాలా కష్టం, శరీరాలను మనసులను సంపదను బాబాకే అర్పణ చేస్తే భక్తులౌతారు. అలా మీవద్ద ఏం లేకుండా పోయినప్పుడు ఇక మీరు ఏమీచేయనవసరం లేదు. దాసగణు కాకా ఇంట్లోని ఆ అమ్మాయి వద్దకు వెళ్లాడు. అతనితో నీ మనసు సూక్ష్మావస్థలో నిద్రావస్థకాదు. చింతనలో ఉంది. బాబా నన్ను అమ్మాయి దగ్గరకు ఎందుకు పంపారు? అమాయకపు పిల్ల ఏం ఉపదేశం చేస్తుంది? ఆ పిల్ల ఆడుతూ పాడుతూ సాయి గుణగానం చేస్తూ ఉంది. చిమ్ముతున్నా సాయి గుణగానం. చేస్తూంది. దాసగణు ఆమెను పూజ చేయటానికి ఒక నిచ్చిత సమయం ఉంది కదా ఉదయం సాయంత్రం పూజ చేయి కాని తింటున్నా గిన్నెలు తోముతున్నా బాబా నామస్మరణ ఎందుకు? అని అడిగాడు, ఆమె నేను ఈగిన్నెలను మాటిమాటికీ తోమక పోతే అవి మెరవవు వానిపై మురికి చేరుకుంటుంది అని చెప్పింది. అట్లే పదేపదే (ఎప్పుడూ బాబాను సర్మించకపోతే మనలను ప్రపంచదుఃఖాలు బాదపెడతాయి, భగవంతుని నామ స్మరణలో పనులు జరిగిపోతుంటాయి. సమయం తెలీకుండా గడిచిపోతుంది. దాసగణు తైలబుద్ది గలవాడు అందుకని అర్థం చేసుకున్నాడు. జ్ఞానవైరాగ్యాల కంటె భక్తి శ్రేష్టం అని ఉద్దవుడు జ్ఞాని కంటే భక్తుడు శ్రేష్టుడని తెలుసుకున్నాడు. ఈ కలియుగంలో వేదశాస్త్రాలు చదటానికి తగినంత సమయం

మనకు లేదు వందసంవత్సరాల ఆయువు ఎప్పుడు అంతమౌతుందో తెలీదు. ఇక ఎప్పుడు చదువుతావు? శ్రీహరి గురించినవి, బాబా చరిత్ర చదివి చదివి ఎప్పుడు పూర్తి చేస్తావు? అయినా వానిలో వాదవిదాలు మెండుగా ఉన్నాయి. అంతకంటె ఉత్తమం బాబా పట్ల భక్తి ఉండటం దాసగణు బాబా వద్దకు వచ్చి సాష్టాంగ ప్రణామం చేశాడు. బాబా అతనికి ఏదైనా కథా రూపంలో చెప్పేవారు. వారు ఒక చిన్న కథను చెప్పారు. ఒక రాజుకు ముగ్గురు కుమారులు. రాజుకు వృద్ధాప్యం వచ్చింది. ముగ్గురు కొడుకులలో ఎవరిని రాజసింహాసనంపై కూర్చోబెట్టాలి అని. రాజు తన గురువు గారిని అడుగాడు. మనం ఏదైనా శుభకార్యాన్ని తలపెట్టినప్పుడు గురువులను పెద్దవారిని సంప్రదించాలి. మరాఠిలో వినమ్రత ఉంటే పరమాత్మను పొందవచ్చు అని అంటారు. కాకా ఇంట్లోని పనిపిల్ల విన్నమతతో బాబాను స్మరించేది. అందుకే బాబాను పొందగలిగింది. రాజు రాజ గురువును అడగగా అతడు యుక్తి పన్నాడు. రాజు ముగ్గురు అబ్బాయిలకు వందవంద రూపాయలను ఇచ్చాడు. మీ ముగ్గురికి వేరు వేరు రాజ భవనాలున్నాయి. ఈ వంద రూపాయలతో మీమీ భవనాలన నింపాలి. దేనితో నింపుతారో మాకేంతెలీదు. కాని ఈ వందరూపాయలతో మీరాజ మహలును నింపినప్పుడే మీకు రాజ సింహాసనం లభిస్తుంది. అని చెప్పాడు. ముగ్గురు ఆలోచించారు వందరూపాలతో ఇంత పెద్ద రాజ మహాలు ఎలా నిండుతుందబ్బా అని పాషాణ బుద్ధికలవాడు, భవనం నిండాలి అంతే ఏదైనా నింపవచ్చు అని తెల్ల వార్లు మహలు చిమ్మి శుభ్రపరచే వాడు వస్తే అతనిని పిలిచి అతనిచేతికి వందరూపాలనిచ్చి, నగరంలో



పడి ఉన్న చెత్త చెదారాన్ని తెచ్చి మహలును నింపివేయాలి అని చెప్పాడు. రెండవ వాడు ఎలా నింపాలో అని ఆలోచించాడు. స్నేహితులందరినీ పిలచి ఇవాళ్ళ మా మహలులో సాయంకాలం జూదమాట మదిరా వగైరా భోగవిలాసాల జల్సాలో పాల్గొనటానికి రండి. నేను వందరూపాలతో మీఖర్చులు భరిస్తానన్నాడు. మూడవవాడు. మహాలు పూర్తిగానిండుగా ఉండాలి. బాగా వెలుగులు విరజిమ్మాలి, సువానలు వెదజల్లాలి అనంద ముప్పొంగేలా ఏదైనా కార్యక్రమం ఏర్పాటు చేయాలి అని తలచి, భక్తులను సాధుసజ్జనులను ఆహ్వానించి పురాణ శ్రవణం, భజన సంకీర్తనలు వగైరాలను ఏర్పాటు చేశాడు. మహాలును దీపాలతో ప్రకాశించేలా అలంకరింప చేశాడు. మిగిలిన డబ్బుతో సువాసనలు గుబాశించే పూలహారాలతో మహాలను శృంగారించాడు. రాజు మంత్రి మొదటి వాని భవనానికి వెళ్ళగా అక్కడ ఆ భవనం అడుగు ముందుకు వేయలేకుండా దుర్గంధంతో నిండిఉంది. రెండవవాని మహలు భోగవిలుసాల జలసాతో ఉంది అటుచూడనవసరం లేదు అని ముందుకు సాగి మూడవ వాని మహాలుకు వెళ్ళి రాజు ఆనంద భరితుడయ్యాడు. నీమహాలు ఎంత నిండతా ఉంది ఇలా నీవు ఎలా చేయగలిగావు అని అబ్బాయిని అడిగాడు, యువరాజు ఇదంతా సాధుసత్పుతుషుల అనుగ్రహం అని జవాబిచ్చాడు. సచ్చిదానందుడు పరిపూర్ణుడు జీవుడు అపూర్ణుడు పరమాత్మనే పూర్ణమనాలి మిగతా అంతా అపూర్ణం. అందువల్ల మీరు పూర్ణావస్థ అని చెప్పారు కదా అందుచే భగవంతుని భజన సంకీర్తనంలను ఏర్పాటు చేశానని జవాబిచ్చాడు.

(సశేషం)

# శ్రీషిరిడి సాయిబాబా జీవిత చరిత్ర

# పారాయణ ఫలితము

శ్రీషిరిడి సాయిబాబా మందిరము, కొవ్వాడ

ప్రేమకు ప్రతిరూపుడైన సాయి ఈ గ్రంథమును పారాయణ చేయు ప్రతివారికి సన్మార్గమును చూపుగాక! సద్గతి కలిగించుగాక! వారి జీవితములలో శాంతి సౌఖ్యములను నింపుగాక! వారిని అన్నివైపుల నుండి రక్షించుగాక! పిన్నలైనా, పెద్దలైనా, వయస్సు బేధం లేకుండా భక్తి శ్రద్ధలతో పారాయణ చేసినచో సాయి వారి జీవితాలను బాగుచేసి, పవిత్రపరచును. ప్రాపంచిక వ్యామోహములు తొలగించి, శాంతి సౌఖ్యములను ప్రసాదించును.

శ్రీ షిరిడి సాయి జీవిత చరిత్ర పారాయణ చేయుటచే ప్రవర్తనలో మార్పు కలిగి మనసా, వాచా, కర్మణా సత్కర్మలు చేయాలనే కోరిక పెరుగును. ఇంద్రియ నిగ్రహము, నిశ్చల భావము కలుగును. సాయియందు అమిత విశ్వాసము పెరుగును. ఈ గ్రంథమును భక్తి శ్రద్ధలతో పారాయణ చేసినచో సాయిశక్తి మనలను రక్షించును, కాపాడును, ఆదుకొనును. తరచు ఈ గ్రంథమును పారాయణ చేయువారికి సాయి స్మరణ శ్వాసయై, వారు సాయి మార్గమున నడిచెదరు. ఈ గ్రంథమును పారాయణ చేయువారి హృదయాలలో సాయి స్థిర నివాసియై ఉండి, వారి గృహాలు సాయి నిలయాలుగా మారును.

శ్రీషిరిడిసాయిబాబా జీవిత చరిత్ర పారాయణ చేయుచు, శ్రీసాయిని





ఆరాధించు వారికి సమస్త పాపములు నశించును. అజ్ఞానము తొలగి అధ్యాత్మికత కలుగును. ఈ గ్రంథమును పారాయణ చేయువారికి, వినిన వారికి ఈ కార్యక్రమమునకు ప్రత్యక్షముగాను పరోక్షముగాను, సహకరించిన వారికి శ్రీసాయి అన్నివైపుల నుండి రక్షించును. వారు అన్ని ఆపదలనుండి గట్టెక్కుదురు.

వారి సందేహములన్నియు బాబా కృపచే నివృత్తియగును. అన్ని కోరికలు బాబా దయతో నెరవేరును. పేదరికము, అజ్ఞానము తొలగును. విద్యార్థులు విధ్యాభ్యాసమునందు, వర్తకులు వ్యాపారమునందు, ఉద్యోగులు ఉద్యోగమునందు, వ్యవసాయదారులు వ్యవసాయమునందు, కళకారులు కళలయందు, రచయితలు రచనలయందు, గాయకులు పాటలయందు, వైద్యులు ఆరోగ్య రంగమునందు, రాజకీయ నాయకులు రాజకీయములందు, ఇంజనీర్లు కట్టడపు పనులయందు, న్యాయవాదులు న్యాయశాస్త్రమునందు మరియు ఎవరెవరి రంగములలో వారు ఘనమైన అభివృద్ధిని తప్పక చెందుదురు. అనారోగ్యము ఉన్నవారు ఆరోగ్యవంతులు అగుదురు. నిరుద్యోగులు ఉద్యోగులగుదురు. అవివాహితులు వివాహితులగుదురు. సంతానం లేనివారు. సంతానము పొందెదరు, కుటుంబ సమస్యలతో బాధపడువారు ఆయా సమస్యలు పరిష్కరింపబడి కుటుంబ సౌఖ్యమును పొందెదరు. అందరి మనసులలోని కోరికలు నెరవేరును. భక్తులు శ్రీ షిరిడి సాయిబాబా వారి పట్ల ప్రగాఢమైన భక్తి విశ్వాసములు శ్రద్ధ-సాబూరి

కలిగియున్నప్పుడు మాత్రమే పైవన్నియు తప్పక నెరవేరును.

రకరకాల మనుష్యులు, స్వభావాలు, ఆలోచనలతో నిండిన ఈ ప్రపంచము లోతైన, భయంకరమైన సముద్రములాంటిది. బాబా లీలలతో కూడిన శ్రీషిరిడి సాయి జీవిత చరిత్రను 11 రోజులు (7రోజులు) పారాయణ చేయుటవలన ఈ ప్రపంచములో మనం ఏ విధంగా మెలగవలయునో దారి చూపును. ఈ గ్రంథ పారాయణ ఫలితంగా మనస్సుకు శాంతి లభించును. ఈ పారాయణ అమృతమువలె తియ్యగాను, పవిత్రంగాను ఉండి మన హృదయములో ప్రవేశించి అహంకారమును నశింపజేయును. అహంకారము తొలగినచో జ్ఞానము కలుగును. జ్ఞానము వలన పాపములు తొలగి మోక్షము సిద్ధించును.

శాంతి ప్రదాత సాయి శరణం

ఓం శాంతి శాంతి శాంతిః

శ్రీ సచ్చిదానంద సమర్థ సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై !


జై సాయి శక్తి! జైజై సాయి శక్తి!!



సాయిభక్తమాల

అరవైముగ్గురు భక్తుల జీవితచరిత్ర - 207 పుటలు
వెల రూ.40/- ప్రతి ఇంట వుండవలసిన గ్రంథం.
సత్సంగంలో పంచండి. ప్రతులకు -
శ్రీ సాయిదర్శన్, దమ్మాయిగూడ,
హైద్రాబాద్ - 500 083



# సాయినాథ ఉవాచ

సేకరణ - వ్యాఖ్యాత సాయిదాసానుదాసు
**సురేంద్రబాబు,** కోవూరు, నెల్లూరుజిల్లా

***(శ్రీసాయివాక్కులు బ్రహ్మవాక్కులు! శ్రీసాయి షిరిడీలో సశరీరులుగా మెలిగిన 60 సం॥రాలలో వారి వాచ అసంఖ్యాకమైన వాక్కులు వెలువడ్డాయి. వాటిలో ఆణిముత్యాల్లాంటి కొన్నింటిని ఏర్చి, సందర్భోచిత వ్యాఖ్యాన సహితంగా దిగువ ఇవ్వడం జరిగింది, అవధరించండి) (గత సంచిక తరువాయి భాగము)***

***(242) "ఇదివరకు కష్టసుఖాలలో నిన్ను అంటిపెట్టుకొని ఉండే మిత్రులనే సంపాదించుకో!"***

రాందాస్ బువా, (హరిదాసు) బాపూనగ్‌కర్, కాంగాంకర్‌లను వెంటబెట్టుకొని నానా సాహెబ్‌చందోర్కర్ శిరిడీ వెళ్ళాడు. వారు బాబా సన్నిధిలో కాసేపు గడిపి అహమద్‌నగర్ వెళ్ళాలనే ఉద్దేశ్యంతో వచ్చారు. అంతేగాక హరిదాసుకు ఆ మరసటి రోజు అహమద్‌నగర్‌లో హరికథ చెప్పవలసిన పని ఉంది. నానాకు మరేదో ఆఫీసు పని ఉంది. కాబట్టి సాయంత్రం రైలుకు తప్పక అహమద్‌నగర్ వెళ్ళాలని నిర్ణయించుకున్నారు, వీళ్ళు నలుగురు బాబాను దర్శించి, సాయంత్రం వరకు మశీదులో గడిపారు. తర్వాత అహమద్‌నగర్ వెళ్ళడానికి బాబా అనుమతి కోరారు. బాబా వారిని భోంచేసిన తర్వాత రైలుకెళ్ళమని ఆదేశించారు. బాబా మాటలు వేదవాక్కుగా భావించి, నానా,

కాంగాంకర్ వాడాకెళ్లారు. హరిదాసుకు బాబా మాటలు నచ్చలేదు. భోంచేసి వెళితే, రైలు తప్పిపోతుందని, రైలు తప్పితే, తన నగర్‌లో హరికథ చెప్పలేక ఆర్థిక ఇబ్బందులకు గురికావల్సి వస్తుందని భయపడి, బాపూను తీసికొని, రాందాసు స్టేషన్‌కు వెళ్లిపోయాడు. నానా తాపీగా భోంచేసి, తిరిగి బాబా అనుమతికోసం మశీదుకి వచ్చాడు. బాబా నానాను ఆశీర్వదించి, వెళ్లడానికనుమతిస్తూ, **"చూచారా, నలుగురు కలిసి వచ్చారు. కానీ ఇద్దరు మిమ్మల్ని వదలి వెళ్లారు. తుదివరకు కష్టసుఖాలలో అంటిపెట్టుకొని ఉండే స్నేహితులను మాత్రమే సంపాదించుకో"** అని హితవు పలికారు. చిత్రంగా ఆ రోజు రైలు చాల ఆలస్యంగా నడుస్తూ నానా, కాంగాంకర్‌లు స్టేషను చేరిన తర్వాతే వచ్చింది. బాబా మాటలు నిర్లక్ష్యం చేసిన రాందాసు,బాపూలు ఆహార పానీయాలు లేక అలమటించారు.

***(243) "దైవానుగ్రహం కోసం వేదం పఠించాలే కానీ, కేవలం భౌతిక సుఖాల కోసం కాదు!"***

కుంభకోణం నుండి వచ్చిన వేద పండితులు, బాబా నుండి భూరికానుకల నాశించి, వారిని దర్శించారు.బాబా నొక ముస్లిం ఫకీరుగా భావించి, వారికి నమస్కరించలేదు. భూమిని విష్ణుపాదాలుగా భావించి, భూమికి నమస్కరించి, వేదపఠనం మొదలుపెట్టారు. దురదృష్టవశాత్తు మధ్యలో మంత్రం మరిచి నిలచిపోయారు. అపార పాండిత్యం గల తాము పఠనంలో మంత్రాన్ని మరచిపోవడమేమిటనే, దుగ్ధతో, దిగ్భ్రాంతి చెందారు. బాబా చిరునవ్వు నవ్వి, వారు నిలిపిన మంత్రం నుండి వేదపఠనం శ్రావ్యంగా



కొనసాగించి పూర్తిచేశారు. బాబా విజ్ఞానానికి పండితులు విస్తుపోయారు. బాబా, పండితులను వారు నమస్కరించిన వారి నుండే కానుకలు గ్రహించమని ఛలోక్తి విసరారు. పండితులు బాబానొక విజ్ఞానఖనిగా తెలిసికొని, వారి పాదాలపై పడి క్షమించమని వేడుకున్నారు. అప్పుడు బాబా వారికి, **దైవానుగ్రహం కోసం వేదం పఠించాలే కానీ, భౌతిక సుఖాలకోసం కాదని,** హితవు పలికారు. తర్వాత వారికి కానుకలిచ్చి పంపారు.

***(244) "గ్రంథపఠనం విడచిపెట్టు, నువ్వేమీ చదవనక్కరలేదు. నీ హృదయాన్ని బుద్ధిని ఏకం చేసి, నన్ను సేవిస్తే చాలు."***

ఒక గురుపూర్ణిమకు భక్తులందరూ సద్గ్రంధాలు తెచ్చి, వాటిని బాబా చేత పవిత్రం చేయించి, తీసుకొని వెళుతున్నారు, రేగే అప్పుడే వచ్చి, యిది గమనించారు. తనే పుస్తకాలు తేనందుకు బాధపడ్డాడు. అతని మన సెరిగి, బాబా పై మాటలతో అతని వూరడించారు. **తను పుస్తకాలు చదనవసరంలేదని, తన హృదయాన్ని బుద్ధిని ఏకం చేసి తమను సేవిసై చాలునని** చెప్పారు.మరొక సారి భక్తులు, కానుకలు, బట్టలు తెచ్చి బాబాకు సమర్పిస్తూన్నప్పుడు కూడ రేగే తనేమీ తేనందుకు చింతించాడు. అప్పుడు కూడ బాబా రేగేను దగ్గరకు పిలిచి, కానుకలన్నీ చూపి, **"ఇవన్నీ, నీవే, తీసుకో"** అన్నారు.

***(245) "ఎవరు ఎవరికి దేనినిస్తారు? ఈ వింతేమిటి? ఇచ్చేదెవరు? ఆడిగించేదెవరు? ఎవరు ఎవరికి విరోధి? అంతా ఒక్కటే, ఎవరిపట్ల ద్వేషం ప్రదర్శించకు!"***

ఒక గృహస్థుడు శిరిడీలో విందుచేసి, అందరిని ఆహ్వానించాడు. దాసగణు విందు కెళ్లకుండ మశీదుకొచ్చాడు. బాబా, "విందుకెళ్లి భోంచేశావా", అని దాసగణునడిగారు. దాసగణు బాబాతో, ఆ గృహస్థుడు తన విరోధని, అందుకే వెళ్లలేదని చెప్పారు. అప్పుడు బాబా పై విధంగా చెప్పి, దాస గణుకు బుద్ధి చెప్పారు.

***(246) "ఎవరైనా మనస్ఫూర్తిగా ఏదైనా కోరితే, నేను ప్రసాదించకపోవడం ఎప్పుడైనా జరిగిందా? ఈ దంపతులు నన్నేమికోరలేదు. కావాలంటే వారినే అడుగు !"***


ఒకసారి శ్యామా బాబాతో, "దేవా! నీవు ఎందరికోరికలో తీరుస్తావు. కానీ ఈ అణ్ణాచించణీకర్, లక్ష్మీబాయి దంపతులు మిమ్మల్ని ఎన్నాళ్లగానే సేవిస్తున్నా, మీరు వారికి సంతానం ప్రసాదించలేదెందుకు?" అనడిగారు. అందుకు బాబా పై మాటలలో జవాబిచ్చారు. తర్వాత వారికి నిజంగా బిడ్డ కావాలంటే, తాము యివ్వడానికి సిద్ధంగా ఉన్నామని, కానీ అతని వంశం ఒక్కతరం మాత్రమే కొనసాగుతుందని, అందువల్ల అతని పేరు చిరస్మరణీయం చేయాలని, తాము సంకల్పించినట్లు చెప్పారు. అలాగే జరిగింది కూడా! అణ్ణాచించణీకర్ కేసు గెలవడం ద్వారా వచ్చిన డబ్బును చావడి మరమ్మత్తులకు వినియోగించేలా బాబా చేశారు. అందువల్ల చావడిలో వారి పేర్లు చిరస్మరణీయంగా మిగిలాయి.

***(247) "ఒప్పుకున్న పని సక్రమంగా చెయ్యి. లేకుంటే ఒప్పుకోకు! "***



ఒకసారి శాంతారాం బల్వంత్ నాచ్నే శిరిడీ వెళుతున్నప్పుడు,సామంత్ అనే భక్తుడు, బాబాకు సమర్పించమని ఒక టెంకాయ,రెండణాలు యిచ్చాడు. నాచ్నే శిరిడీ వచ్చి, సామంత్ ఇచ్చిన టెంకాయ మాత్రం బాబాకు సమర్పించాడు కాని రెండణాలు విషయం మరచిపోయడు. సర్వజ్ఞుడైన బాబాకు తెలియనిదేముంది? రెండురోజులు వరుసగా నాచ్నే తమను దర్శించినప్పుడు, అ రెండుణాలు యిస్తాడేమోనని వేచిచూశాడు. కానీ నాచ్నే యివ్వలేదు. మూడువరోజు నాచ్నే ఇంటికి వెళ్లడానికి, బాబా అనుమతికోసం వచ్చాడు. బాబా అతనికి అనుమతి ప్రసాదిస్తూ , **"చితలీ మీదుగా వెళ్లు, కానీ ఆ పేద బ్రాహ్మణుడు యిచ్చిన రెండణాలు యివ్వలేదేం?"** అనడిగారు. నాచ్నే మరచిపోయినందుకు సిగ్గుపడి, రెండుణాలు బాబాకిచ్చి క్షమాపణకోరాడు. అప్పుడు బాబా పై విధంగా బోధచేశారు.

***(248) "అనుభవం అనేది ఎద్దులకు రాదు!"***



ఒకసారి దాసగణు శిరిడీ వెళుతుండగా దారిలో ఒక వ్యక్తి తటస్థపడి, సాయిబాబాపై ఉన్నవి, లేనివి కల్పించి చెప్పి, వారిని ఘాటుగా విమర్శించాడు. ఇది విని దాసగణు మనస్సు కాస్త చలించింది. కానీ శిరిడీ చేరగానే, నూల్కర్ అనుభక్తుడు, సాయిబాబానొక మహాత్మునిగానూ, సిద్ధపురుషునిగానూ వర్ణించి, దాసగణును సమాధాన పరిచి, ఆరతికి తీసుకెళ్లాడు. అప్పుడు సాయి అతనితో, "నీవు నూల్కర్‌ను మనస్ఫూర్తిగా సేవించాలి. అందులో న్యూనత ఏమీలేదు" అన్నారు. దాసగణు బాబా మాట ప్రకారం నూల్కర్‌ను

సేవించబోయాడు. కానీ అతను నిరాకరించాడు. దాసగణు తిరిగి మశీదుకొచ్చి బాబాతో, “మీ ఆదేశం నాకర్థంకాలేదు” అన్నాడు. బాబా అనుభవం అనేది ఎద్దులకు రాదు అన్నారు. ఈ మాటలు కూడ దాసగణుకు అర్ధంకాలేదు. తర్వాత సాయియే అతనికీ మాటలు అర్థమయ్యేలా చేశారు. దాసగణుకు సాయిపై భక్తి విశ్వాసాల దృఢపడేలా, మరెవ్వరూ చేయలేనంత సహాయం నూల్కర్ చేశారు. అతను చేసిన మేలును గుర్తించి, కృతాజ్ఞతా భావం కలిగి ఉండాలని, సాయిభావనగా దాసగణు తెలుసుకున్నాడు.

***(249) “ఉత్తినే కూచోడం కంటే కాస్త చేతులైనా కదిలించావు. నయమేలే!”***



కపర్దే శిరిడీలో ఉన్నప్పుడు ఒకరోజు మశీదుకెళ్లి, బాబాను దర్శించాడు. బాబా అతనిని, “ఈ రోజు నీవేంచేశావు”? అనడిగాడు. కపర్దే ఆ రోజు ఏమీ చేయకుండ వ్యర్థంగా గడిపాడు. కానీ ఉత్తరాలు వ్రాసిన విషయం జ్ఞాపకం వచ్చి, “ఉత్తరాలు వ్రాశాను బాబా”? అన్నాడు. బాబా నవ్వి,హాస్యంగా, “ఉత్తినేకూచోడం కన్నా కాస్త చేతులన్నా కదిలించావు. నయమేల్! అన్నారు. మిగతా భక్తులు కూడ నవ్వారు. **ఏ పనీ చేయకుండ కాలాన్ని వ్యర్థంగా గడపకూడదనే ప్రబోధం** బాబా చెప్పిన మాటలలో దాగివుంది!

(ఇంకా ఉంది)





# అధ్యాత్మిక దర్శన్

బ్రతికి వున్నంత కాలము మోహము, ఆసక్తి మొదలైన వాటివల్ల చిక్కుకుంటాము. మరణించేప్పుడు కూడా వీటిపై మనసులాగితే ప్రేతము మొదలైన జన్మలలో భ్రమించాల్సి వస్తుంది.కాబట్టి, సేవా కార్యక్రమాలలో మనస్సును నిలుపడమే వీటికి సర్వోత్తమమైన ఉపయోగము. ఈ శరీరము ఎప్పుడో ఒకప్పుడు మట్టిలో కలిసిపోవల్సిందే. దీనిని ఎక్కువలో ఎక్కువ ఇతరుల సేవలోనే వినియోగించాలి. సేవయే అన్నింటికంటే పెద్దధనము. ఇతరుల సేవచేయడం వల్ల మనస్సు శుద్ధమై ఆత్మ కళ్యాణంలో సమర్ధమవుతుంది.

అన్ని ప్రాణులను, వస్తువులను, కర్మలను, భావములను భగవత్ స్వరూపముగా అనుసంధానముతో సాధన చేస్తే సాధకుని హృదయంలో ఉత్సాహము, సమదృష్టి, ఆనందము, శాంతి, అవిచ్ఛిన్నత, భగవచ్చింతన ఎప్పుడూ పాదుకొని ఉంటాయి. దీనితో భగవంతుని యందు అచంచలమైన భక్తి విశ్వాసములు కలిగి, అనుగుణముగా భగవత్ప్రాప్తి కలిగితీరుతుంది.

భగవదారాధన అంటే అతని ఆజ్ఞన పాలించడమే. అదే అతని సేవ అని తలచి చేయడం వల్ల ఆనందము, ప్రశాంతత తప్పక కలుగుతాయి.

ప్రస్తుతం లోకులు దుర్గుణాలను దాచుకొని లేని సద్గుణాల మూటలు ప్రదర్శిస్తూ ప్రచారం చేస్తూవుంటారు. ఇది నరకానికి సరాసరిబాట. కాబట్టి గౌరవ మర్యాదలను పొందాలన్న కోరికను మనస్సులో నుంచి  తీసివేయాలి. సమాజంలో మనకు ప్రతిష్ఠ లభించినా మనము దానికి యోగ్యులము కాకపోతే మనము పతనము అవుతాము. గౌరవం, ప్రతిష్ఠ పెంచుకోదలచిన వారినుండి భగవంతుడు దూరమవుతాడు.

అహంకారము, మమకారము ఈ రెండే దుఃఖాలకు మూలకారణము. కాబట్టి శరీరం కలిగిఉన్నందుకు అహంకారము, శరీరముతో సంబంధమున్న ప్రాణులపై పదార్థాలపై, మమకారమును వదలివేయాలి. నిష్కామభావనతో భజన, ధ్యానము, సత్సంగము,  స్వాధ్యాయము దీనితో జీవితాన్ని గడపాలి. అలాగే ప్రాణులన్నీ పరమాత్మ యొక్క స్వరూపమని తెలిసి అహంకారము లేకుండా నిష్కామభావనతో త్రికరణ శుద్ధిగా అందరినీ సేవించాలి. అందరిపట్ల సమాన భావనతో దయ మరియు ప్రేమభావము కలిగి వుండాలి. ▯

ఓం గణేశాయ నమః

# అష్టగణపతి క్షేత్రములు

*(గత సంచిక తరువాయి భాగము)*

## 7.శ్రీ విఘ్నేశ్వర్-ఓఝర్



అభినందనుడను రాజు చాల ఘోర తపస్సును, యజ్ఞములను చేయ మెదలిడెను. అవి సఫలమైనచో తన పదవికి ముప్పువచ్చునని, ఇంద్రుడు భయపడెను. అందుచే అతడు ఆ తపస్సును, యజ్ఞములను భంగము చేయుటకు విఘ్నాసురుడను వానిని పంపెను. అతడు అభినందనుని యజ్ఞములతో సహా, సర్వయజ్ఞములను ధ్వంసము చేయసాగెను. దానితో ధర్మము నశించి, వైదికకర్మలు తగ్గిపోయెను. అప్పుడు దేవతలందరు గూడి గణపతిని ప్రార్థించిరి. విఘ్నాసురునిబారినుండి ప్రపంచమును కాపాడుమని కోరిరి. వారి కోరికమేరకు విఘ్నేశ్వరుడు పార్శ్వమహాముని, దీపవత్సల అను దంపతులకు కుమారుడుగా అవతరించెను. అతడు తన అంకుశముతో విఘ్నాసురుని లాగికొనివచ్చి, అతనిని దేవతల ముందు ఉంచెను. ఆ అసురుని మాయలనన్నింటిని తన శక్తితో ఎదుర్కొని, వాటిని నాశనము చేసెను. విఘ్నాసురుడు ఓడిపోయి, చేయునది లేక వినాయకునిపాదములపైపడి



శరణుజొచ్చెను. తనను రక్షించి, తన పేరు కూడా వినాయకుని పేరుతో కలుపుకొమ్మని కోరెను. వినాయకుడు అంగీకరించెను. అందుచే ఇచ్చటి వినాయకుని నామము 'విఘ్నేశ్వర వినాయక' అని ప్రసిద్ధి చెందినది. విఘ్నాసురుని కోర్కెను మన్నించిన వినాయకుడు, తనిని ఈ విధముగా ఆజ్ఞాపించెను. "వినాయకుని ఈ కొత్త నామముతో స్మరించి ఎవరు పూజించెదరో, వారికి ఎట్టి విఘ్నములు రాకుండ చూడుము. అట్లు చేయని వారికి విఘ్నములను కల్పించుము."-వినాయకుడు ఈ విధముగా దేవతలను రక్షించినందులకు, వారందరును సంతోషించిరి. వారే ఈ ఓఝర్ దేవాలయమునందు గణపతిని ప్రతిష్ఠించిరి.

గమనిక: ఓఝర్ గ్రామము పూణే జిల్లాలో జున్నర్ తాలూకాలో పూణేనుండి 35 కిలోమీటర్ల దూరములో ఉన్నాది. □


**అన్న దాతలు**

కీ॥శే॥ కావూరి అఖిలాండేశ్వరమ్మగారి పేర ప్రతి సం॥రం అన్నదానం జరుపటకు రూ 6,116.00

శ్రీ కావూరి శివరామ కృష్ణయ్యగారి పేర ప్రతిసం॥రం అన్నదానం చేయుటకు రూ1,116.00లు.



దాతపేరు : **కావూరి శివరామకృష్ణయ్య,** గాంధీనగర్, తెనాలి.

Sri Sai Darshan Charitable Trust

**రాజపోషకులు, జీవిత సభ్యులు**

| | |
|---|---|
| శ్రీ కొవూరు సత్యనారాయణ - | తెనాలి. |
| శ్రీమతి కొడలి విజయరాణి - | హైదాబ్రాద్ |
| శ్రీ పోకూరి సత్యనారాయణ - | రామచంద్రపురం |
| శ్రీ కె.నరశింగరావు - | విశాఖపట్నం -2 |
| శ్రీ ఈపూరి సత్యనారాయణ రాజు - | విశాఖపట్నం-46 |
| శ్రీయం.రమేష్ బాబు - | మౌలాలి, హైదాబ్రాద్. |

శ్రీసాయిదర్శన్

# శ్రీలలితా సహస్రనామములు(అర్ధసహితము)

(గతసంచిక తరువాత భాగం) – ***యఅమిల్లిసరోజినిజోగారావు.*** హైదరాబాద్

**101."ఓం మణిపూరాంతరుదితాయై నమః"** : మన, నాభిస్థానంలో మణిపూరకమను దశదళకమలం వున్నది అని కుండలినీ యోగంలో ఇలా వివరించారు. "మణిపురం అను, పది దళాల కమలం వద్ద, రత్నమయపీఠముపై రత్నాలంకృతమై భాసిల్లు శ్రీమాతను యోగులు దర్శించును" అని వశిన్యాది వాగ్దేవతలు వర్ణిస్తున్నారు. బ్రహ్మగ్రంథి, విచ్చేదనము తర్వాత యోగులకు ఈ సర్వాభరణభూషిణి యొక్క దర్శనం, సాధ్యము. శ్రీజ్ఞానప్రదాయినికి సాష్టాంగనమస్కారము.



**102."ఓం విష్ణుగ్రంథివిభేదిన్యై నమః"** : మణిపురము దాటి సాధకుడు విష్ణుగ్రంధి వద్దకు చేరును. కుండలినీ యోగసాధనచే విష్ణుగ్రంధిని భేదించి, యోగమార్గంలో పయనించి మాయాతీతుడై ''నేను చేస్తున్నాను'' అను తనలోని కర్తృత్వాహంకారమును,అనగా శరీర అహంకారమును భేదించి, జీవభావం నుండి దైవభావము లీనమై స్థూలదేహభావం నుండి సూక్ష్మశరీర జ్ఞానము కల్గును. విష్ణుమాయ తొలగి, కలయో వైష్ణవమాయో అన్నట్లు సంశయాత్మకబుద్ధి విడనాడి సృష్టిమాయనుండి "బుద్ధి"ని జాగృతము చేసి, మణిపూరకచక్రం నాభికిపైన వున్న 'విష్ణుగ్రంధి'ని భేదించిసాధకుడు మాయాతీతుడగును.

**102."ఓం ఆజ్ఞాచక్రాంతరాళస్థాయై నమః"** : ద్విదళపద్మమైన ఆజ్ఞాచక్రమున, ఆజ్ఞాపరుడైన శ్రీశివానంద గురువు గురురూపిణి భాసిల్లుటచే ఆజ్ఞాచక్రమన్నారు. ఆజ్ఞాచక్రాంతరాళస్థ శ్రీశివశివానికి నమస్కారము.

**104."ఓం రుద్రగ్రంధివిభేదిన్యై నమః"** : విష్ణుగ్రంధి భేదించిన తర్వాత పన్నెందు దళములతో గల పద్మము హృదయమునగల 'అనాహత చక్రము'న, "రుద్రగ్రంధి"ని సాధకుడు భేదించి మన భ్రూమధ్యస్థానమున ద్విదళపద్మము ఆజ్ఞాచక్రమునకు చేరి, ఆత్మగురువునకు ఆత్మార్పణజేయును.

**105."ఓం సహస్రారాంబుజారుఢాయై నమః"** : భక్తుడు,సాధకుడు జగదీశ్వరి కరుణామయి, అపాంగకరుణావీక్షణమున, "బ్రహ్మ, విష్ణు, రుద్రగ్రంధు"ల భేదించి, వేలకువేల, అనంత తేజోమయదళములు గల పద్మం సహస్రారచక్రమున, మన శిరసునందు శ్రీపరబ్రహ్మస్వరూపిణి,శివశక్త్యైక్యరూపిణి, శివశివాని భాసిల్లు దివ్యతేజోమయ సన్నిధానమునకు చేరి, అచట ఆరూఢయైన శివశివాని, పరమేశ్వరి స్థానమునకు చేరుకోగల్గును, జ్ఞానమునకు, అమృతస్థానమునకు, తుదిమెట్లు సహస్రారకమలమునకు చేరుకొనును.

**106."ఓం సుధాసారాభివర్షిణ్యై నమః"** : సహస్రారకములంలోని అమృతమయి సుధాసారాభివర్షిణి. అనగా, తనను అనంత భక్తితో సేవించువారిపై అమృతవర్షము కురిపించి, అమృతత్వం ప్రసాదించును. అనగా జన్మరాహిత్యం నిర్వాణ సుఖప్రాప్తి, నిర్వాణస్థితి ప్రసాదించును. తన భక్తునికి శరీరంలోని 72 వేల నాడీసముదాయమును, అమృతవర్షముతో తనియచేయును. అపుడు స్వస్వరూపసంధానమున ఆత్మవిదుడు, జీవన్ముక్తుడగును. ఆత్మాకర్షిణికి నమస్కారము.

# ప్రియమైన పశువు

రచన :సాయిక్రిష్ణ, షిర్డి

భగవంతుని సృష్టి ఎంతో విశాలమైనదే కాకుండా మరెంతో విచిత్రమైనది కూడా. ఆయనచే సృష్టించబడిన ఈ విశాలమైన విచిత్ర సృష్టిలో చితాత్రి చిత్రమైన జీవులెన్నోవున్నాయి.

కంటికి కనిపించని సూక్ష్మాతి సూక్ష్మమైన జీవులు మొదలుకొని ఏనుగులాంటి బలమైన భారీ ఆకారం కల్గిన జంతువులు కూడా ఆయన సృష్టిలో చోటుచేసుకొన్నాయి.

ఇంతటి విశాలమైన సువిశాల సృష్టిలో ఒక్కొక్క జీవికి ఒక్కొక్కరకమైన శరీర నిర్మాణం... ఒక్కొక్కరకమైన ఆహారం... అయిన ఏ జీవికి కావలసిన ఆహారం ఆ జీవికి సిద్ధపర్చబడె వుంటుంది. అదె ఆ భగవంతుని మాతృ హృదయానికి తార్కాణం.

అంటే సృష్టి స్థితి లయ కారకుడైన భగవంతుడు ఎంతో ముందు చూపుతో...ఎంత ప్రణాళికాబద్ధంగా ఈ సృష్టి కార్యాన్ని నిర్వహించాడో చూడండి.

కాకుంటే ఎన్నా లక్షల సంవత్సరాల క్రితం ఆ అద్వితీయ భగవంతునిచే సృష్టించబడం పక్షులు భవిష్యత్‌లో గాలిలో ఎగురుతూ విద్యుత్ తీగలమీద కాలుమోపి ప్రాణాలు పోగొట్టుకుంటాయని అందువలన పక్షి జాతే అంతరించిపోతుందని పక్షుల పాదాలకు విధ్యుత్‌ని నిరోధించే శక్తిని ఏర్పరిచాడు ఆ భగవంతుడు.



ఆయన ముందు చూపుకి ప్రణాళికా బద్ధమైన ఆయన సృష్టికి ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే అసలు ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకంటే అంతటి ప్రజ్ఞాశాలి సునిశిత దూరదృష్టి కల భగవంతుడు ఈ అనంత సృష్టిలో మనిషి అనే ఒక జీవిని కూడా సృష్టించాడు.

ఆదిలో ఈ జీవి కూడా పశువర్గానికి చెందినదే. అన్ని పశువుల్లాగె... అడవుల్లో... చెట్లలో చేమల్లో నివశిస్తూ... ఆకులు.. అలములు... మాంసము తింటూ జీవించిన పశువే.

అటువంటి మనిషి అనబడే ఈ పశువుని సృష్టించటంలో అనంతశక్తి మంతుడైన భగవంతుడు ఎంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాడనిపిస్తుంది.

ఎందుకంటే ఆయనచే సృష్టించబడిన ఈ అనంత సృష్టిలో మరే జీవికి లేనటువంటి ఆలోచనాశక్తి...అవగాహనా శక్తి...సృజనాత్మక శక్తిలాంటి ఎన్నో అపూర్వ శక్తులను మనిషి అనబడే ఈ పశువుకి (జీవికి) చెందచేశాడు.

అంతటి గొప్ప జీవిని పదే పదే పశువు... పశువు... అంటున్నందుకు క్షంతవ్యుడను. కాని మనిషి అనబడే ఈ జీవి ఒకనాడు వాలం (తోక) కలిగిన పశువే...అందుకు మనిషి వెన్నెముకన చివర వుండే ఆకారమె సాక్ష్యం.

అటువంటి మనిషి అనబడే పశువు కూడా మిగత పశువులు లాగే గుంపులు గుంపులుగా జీవించేది.

కాలక్రమేణా భగవంతుడు తనకు ప్రసాదించిన ప్రత్యేక శక్తుల సహకారంతో ఈ సృష్టిలో తన పరిస్థితిని ఎంతో మెరగుపర్చుకొని, తనకంటూ ఒక ప్రత్యేకస్థానాన్ని ఏర్పరుచుకుంది...మనిషి అనే ద్విపాద పశువు.

కాదు...అలా మనిషి సృష్టిలో ఒక ప్రత్యేక స్థానం పొందే విధంగా ప్రణాళికాబద్ధమైన ఏర్పాటు చేసి కొనసాగించాడు అనంతశక్తిమంతుడు యుక్తిమంతుడు అయిన భగవంతుడు.

ఆ విధంగా భగవంతుని సంపూర్ణ అనుగ్రహంతో ఈ అనంత సృష్టిలో తనకుంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొందిన మనిషి, పశువర్గం నుండి విడిపడి... తనను మానవజాతిగా ప్రకటించుకొని...పశుపక్ష్యాదులమీద ఆదిపత్యం సాధించి...వాటిని తన సేవలకు ఉపయోగించుకొనే స్థాయికి ఎదిగాడు.

ఐతే ....ఏంటి? ఎందుకీ సోది అనిపించవచ్చు... ఇది సోది కాదు...

ఈ మనిషి అనబడె పశులికి...ఇంతటి ఉన్నత స్థానాన్ని ప్రసాదించిన ఆ పశుపతి సర్వేశ్వరుని ప్రణాళికకు ఒక కారణం ఉంది.

ఈ సకల చరాచర జీవకోటిలో తనచేత సృష్టించబడ్డ అంచనాకి అందనంత జీవకోటి ఉండగా ఈ మానవజాతికే ఇంతటి ఉన్నతస్థానం ఇయబడటానికి గల కారణం చాలా ఉన్నమైనది,.. ఆధ్యాత్మికమైనది.

ఆయన పర్యవేక్షణలో నిరంతరం నిర్విరామంగా భ్రమించే జనన మరణ చక్రంలోని అనంత జీవకోటి తమ తమ కర్మఫలాల ఫలితంగా మరణిస్తూ... తిరిగి జన్మిస్తూ...ఆ చక్రభ్రమణంలో కొట్టుమిట్టాడుతూ వుంటుంది...అటువంటి ఆ చక్ర భ్రమణంలో పుణ్యకార్యాలవలన భగవంతునిలో ఐక్యంకావటానికి అర్హత సంపాదించిన జీవులకు ఆ సర్వేశ్వరుడు ప్రసాదించే జన్మే "మానవ" జన్మ... అందుకే ఆ పశుపతికి ఈ మానవులంటే అంతటి ప్రేమ... అనురాగం...అందువల్లనే మానవుడు ఆ పశుపతికి ప్రియమైన పశువుఅయ్యాడు.



ఆ సర్వేశ్వరుని ప్రేమకు పాత్రుడయిన మానవుడు... తనకు దూరమైన పశుత్వాన్ని పూర్తిగా త్యజించి... భగవత్ ప్రసాదితమై మానవత్వాన్ని ఆలంబనచేసుకొని ఆయనలో ఐక్యం కావటానికి ప్రతిక్షణం తపించాలి...ఆ సర్వోన్నతుని ప్రణాళిక కూడా అదే.

తనలో ఐక్యం కావాలని తపిస్తూ తనకోసం వేయి కళ్ళతో వెదికె జిజ్ఞాసులకు సక్రమమార్గాన్ని సూచించటానికి సద్గురు మూర్తిగా అవతరించాడు త్రిమూర్తి రూపుడైన దత్తాత్రేయుడు.

ఆ దత్త పరంపరలో అవతరించిన దివ్యజ్యోతీ శ్రీషిర్డి సాయిబాబా.

ఈ మానవుని మీద ప్రేమతో తనలో ఐక్యం చేసుకోవాలనే తపనతో ఈ మానవుని కోసమే మానవరూపంలో శ్రీషిర్డి సాయిబాబాగా అవతరించాడా పశుపతి...

అటువంటి సర్వోన్నతుడైన సద్గురుమూర్తి శ్రీషిర్డి సాయిబాబా వారి పాదాల నాశ్రయించి... సర్వశ్వశరణాగతిపొంది, ఆయన మార్గంలో నడకసాగిస్తే... ప్రేమతో చేయి అందించి... మోక్ష మార్గాన నడిపి తనలో ఐక్యం చేసుకుంటాడు... దయాసాగరుడైన సాయి భగవాన్

తను ప్రేమించే పశువును తనలో ఐక్యం చేసుకోవటానికి ఎంతటి ప్రణాళిక సిద్ధంచేసుకున్నాడో చూడండి ఆ పశుపతి. అటవంటి ఆయనలో ఐక్యం కావటానికి అనుక్షణం తపిద్దాం.

.....ఓంసాయిరాం...

# మహనీయుని సూక్తులు....



జగన్నాటక సూత్రధారి మనలను ఒక్కొక్కసారి అనుకూల పరిస్థితులందుంచి సుఖాన్ని కలిగిస్తాడు. మరొకసారి మనలను ప్రతికూల పరిస్థితులందుంచి దుఃఖాన్ని కలిగిస్తాడు కూడ అయినా మనం ఒడిదుడుకులకు ఏ మాత్రం చలించక "అంతా మనమంచికే" అని భావించాలి.

సర్వాంతర్యామి రాత్రింబవళ్ళు పలువిధాలుగా మనకు దర్శనమిస్తాడు. మౌన స్వరూపుడుగా నుండి బ్రహ్మాండశబ్దానికి కారణభూతుడగుచున్నాడు. ఆయన అనంతశక్తులు భూమండలంలో పలురకాలు. ఆయన లీలలు, మహిమలు, అత్యద్భుతాలు, అగోచరాలు. విశ్వేశ్వరుని మార్గాలు అనంతమైనవి, గంభీరమైనవి.

భగవానుడు సర్వాంతర్యామి అనీ, ఆ దివ్యమూర్తి ఆశీస్సులేనాటికైనా లభిస్తాయనీ, సర్వవేళల ఎక్కడనైనా ఆయనను దర్శించగలననీ భావించ గలిగినవాడు, సాధకుడు బ్రహ్మానంద భరితుడౌతాడు.

నీవు మనస్ఫూర్తిగా దేవదేవుని మహిమలను అవగాహన చేసుకొనవలెనని భావిస్తే, ఆయనే నిన్ను ఆ సద్గురువుకడ చేరుస్తాడు. ఆయన కొరకై నీవు అన్వేషన చేయ పనిలేదు.

శరణాగతి :- సర్వస్వాన్నీ భగవంతునికి అర్పించి తనకు సుఖంగానీ, దుఃఖంగానీ, ఏది సంభవించినా అది తన కర్మ ఫలం నుంచే వస్తుందని విశ్వసించి, ఆయనపైనే ఆధారపడి ఉండటాన్ని 'శరణాగతి' అంటారు.

శరణాగతిభావం:- శరణ+అగత=శరణాగత-తనకు రక్షణ కోరి అర్థించడం. సర్వులకూ దైవమే రక్ష.



# వార్తలు

**శ్రీకాకుళం జిల్లా :**

నందిగామ మండలి, దిమిడిజోల గ్రామములో శ్రీసాయిబాబా ఆలయ నిర్మాణ ప్రారంభోత్సవము ది.6-3-2008న అనగా గురువారం శివరాత్రిరోజున మధ్యాహ్నం 1గంIIనుండి 2గంIIల మధ్య దిమిడిజోల కొండపైన శ్రీషిరిడిగిరిపైన ఆలయనిర్మాణ శంకుస్థాపన (శుభంరాయి శంకుస్థాపనచేయబడినది.) ఆలయనిర్మాణ ప్రదేశ స్థలములో వేపచెట్టు, చెట్టు ప్రక్కన పుట్ట కూడా ఉండుట దైవానుగ్రహం ఆ రోజున సుమారు 300బాల సాయి భక్తులతో శ్రీషిరిడి సాయిబాబాకు జయజయ నినాదాలుచేస్తూ గిరిపైకి ఎక్కినారు. సంకల్పబలంతో బాలురచే నిర్మించబడుచున్న శ్రీసాయిబాబా ఆలయ నిర్మాణమునకు సాయిబంధువులు విరాళములిచ్చి ఆలయనిర్మాణము పూర్తి చేయించగలరు.

**శ్రీషిరిడీ సాయిబాబా భక్తబృందం**

*దిమిడిజోలగ్రామం. (వయా) టెక్కలి. శ్రీకాకుళం జిల్లా*

**నెల్లూరు జిల్లా :**

నెల్లూరు బాలాజీనగర్‌లోని కొప్పవరపు వారివీధిలో నున్న శ్రీసాయినిలయం బాబా ఆశ్రమ మందిరంలో మార్చి 9వ తేదీ సిద్దేశ్వర్ సంత్ శ్రీగులాబ్ బాబావారి మహాసమాధి మహోత్సవం శుభసందర్భముగా సోదర గులాబ్ బాబా భక్తులు శ్రీ.పి. రాజాగారిచే శ్రీగులాబ్ బాబా జీవితచరిత్ర పారాయణ మరియు శ్రీసాయి ధర్మప్రచార సంస్థ(ఒంగోలు) సభ్యులు శ్రీ.యస్. శ్రీనివాస్‌గారిచే శ్రీసాయి మాష్టర్ సత్సంగ భజనలు మరియు ప్రత్యేక పల్లకీ సేవ ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సోదరసాయి భక్తులెందరో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు.

**శ్రీసాయి దర్శన్ ప్రచారప్రతినిధి నాగార్జునరావు**

***Bangalore***

Sri Sai Spiritual Centre, 1st Block, Thyagarajanagar, Bangalore-28 (Ph.26766922), Founder patron H.H.Sai Padananda Sri Radha Krishna Swamiji 55th Anniversary of the Centre. "Sri Rama Navami",& Celebration of 102nd Birthday of Sri Radhakrishna Swamiji - 07-04-2008, 14-04-2008 and 15-04-2008.

On 07-04-2008 Monday, 7.30 am Abhishekam to Sri Sai Baba & Swamiji, 6.00 pm Panchanga Sravanam, 7.00 pm Bajans by Sri Vittal Srinivas Bhajan Mandali on 14-04-08 Sir Rama Navami Monday at 7.30 am Abhishekam to Sri Sai Baba & Swamiji 10.00 am Rama Taraka Mantra Japa "Sri Ram Jai Ram Jai Jai Ram" 12 noon Arathi & Prasada Viniyoga; 6.30 Bhajans; 8.00 pm procession of Baba & the Swamiji's. 15-04-2008 Sri Radhakrishna Swamiji's Birthday; Tuesday 7.30 am Abhishekam to Sri Sai Baba, Swamiji; 6.30 pm Bhajans; 8.30 pm. Arathi (In the service of Baba & Swamiji,

**(R. Sheshadri, President, Sri Sai Spiritual Centre)**

***తూర్పు గోదావరి జిల్లా :***

కడియం మండలం వేమగిరి కొండాలమ్మనగర్‌లో మార్చి 8వతేదీ శనివారం అఖండ సాయినామ సంకీర్తన జరిగినది ఉదయం గం॥5-15 లకు ధవిళేశ్వరం షిర్డీసాయి మందిర్ కమిటీ వారిచే కాకడ హారతి నిర్వహించబడినది. తర్వాత ధవిళేశ్వరం షిరిడీ సాయి మందిర్ కమిటీ, కడియం రామకృష్ణగారి బృందం, పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలు కమిటీ వారితోను, ఉదయం 6 గం॥ల నుండి సాయింకాలం 6 గం॥లవరకు అఖండ సాయినామ సంకీర్తన ఘనంగా నిర్వహించబడినది. అనంతరము 6 గం॥లకు ధూప్ హారతి ఇవ్వబడినది. అనంతరం సుబ్బరాజన్‌గారిచే షిర్డి సాయిబాబా వారి ఏక పాత్రాభినయం ఘనంగా నిర్వహించబడినది.

భక్తులకు హైదాబ్రాద్ శ్రీసాయి దర్శన్ వారిచే పంపబడిన శ్రీసాయి దర్శన్ మాసపత్రికలు, దాసగణూకృతస్తవనమంజరి, శ్రీసాయి సంక్షిప్త జీవితచరిత్ర పుస్తకములు పంచబడినవి. భక్తులకు ప్రసాద వితరణ జరిగినది.

**-పి.వీరభద్రరావు. శ్రీసాయిదర్శన్ ప్రచార ప్రతినిధి వేమగిరి**

Printed Published and owned by A.V.Ramana Rao at 1-5-62/2/B Maruthi Nagar, Hyderabad - 500 060. Printed at Sri Kala Printers, 1-1-781/B/4, Gandhi Nagar, Hyderabad - 80 Ph : 27611864, on behalf of Roopa Art Centre, Keshav Memorial Lane, Narayanaguda, Hyderabad - 029. Editor - **A.V.Ramana Rao**